PRGI Reg No -“APTEL/26/A1193
# నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...

ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 136, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 06 - జూలై - 2026 , వెల రూ.5/-

### జగన్ చెబుతున్న 'మావిగన్'...
## తూటా లేని గన్



- మావిగన్ అనే గన్ పేలదంటూ దినకర్ సెటైర్లు
- అయోమయం జగన్నాథం అనేలా జగన్ తీరు ఉందని ఎద్దేవా
- సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి సర్కార్ ముందుకు సాగుతోందని వ్యాఖ్య

వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ నేత, ఇరవై సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజధాని అంశంపై జగన్‌కు కనీస అవగాహన లేదని విమర్శించారు. 'మావిగన్' అనేది తూటా లేని గన్ అని... మిగతా 2లో

### జగన్ హయాంలోనే అన్నీ జరిగితే.. చంద్రబాబు క్రెడిట్ చోరీ ఏంటి?"



- కడప స్టీల్ ప్లాంట్ పెట్టేందుకు జగన్ హయాంలోనే అన్నీ జరిగాయన్న అవినాశ్
- 2022లోనే 1100 ఎకరాల భూసేకరణ జరిగిందని వెల్లడి
- జగన్‌ను దూషించడానికే కడప సభ పెట్టినట్టుందన్న అవినాశ్

"కడప స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించి భూసేకరణ, పర్యావరణ అనుమతులు, జీవోల జారీ అంతా జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే జరిగితే... ఇప్పుడు సీఎం చంద్రబాబు ఆ క్రెడిట్ నాదే అని చెప్పుకోవడం హాస్యాస్పదం" అని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శించారు. శనివారం కడపలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మిగతా 2లో

### ఆదర్శ గ్రామంగా నలగంపల్లె.. కుప్పం అంతటా
# 'నెట్ జీరో' మోడల్

**కుప్పంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన**

**పరిశ్రమల్లో మంచి ఉద్యోగాలు పొందాలంటే నైపుణ్య శిక్షణ కీలకం.**

**'నెట్ జీరో' విధానాన్ని పాటిస్తున్న నలగంపల్లె గ్రామంలో పర్యటన**

- సౌర విద్యుత్ వినియోగంతో నెలకు రూ.400 ఆదా చేసుకుంటున్న గ్రామస్థులు
- ఈ విధానాన్ని కుప్పం అంతటా అమలు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించాలని, ఈవీలను చేర్చాలని సూచన
- గతంలో ఎన్టీఆర్ హయాంలో ఆర్టీసీ బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు... మళ్లీ ఇప్పుడు మోడల్ బస్ స్టేషన్, డిపోకు శ్రీకారం చుట్టాం.
- సోలార్ విద్యుత్ వినియోగించుకునేలా ఆర్టీసీ బస్ డిపోలో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తున్నాం.
- స్వర్ణ కుప్పం లక్ష్యాన్ని సాధించడానికి మార్గం సుగమం అయ్యేలా పరిశ్రమలు తెస్తున్నాం.
- ఉద్యోగాల కోసం కుప్పానికి రావాలే తప్ప.. కుప్పం నుంచి వలసలు ఉండకూడదనే లక్ష్యంతో పని చేస్తున్నాం.
- నిన్న ఒక్కరోజులోనే 30 ప్రాజెక్టులు, రూ.9,322 కోట్ల పెట్టుబడులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, ఎంఓయూలు చేసుకున్నాం.
- ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 80 వేల మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుంది. కుప్పం అభివృద్ధికి ఇవి దోహద పడతాయి.




జొన్నగిరిలో గోల్డ్ ఫీల్డ్స్ ప్రారంభించాం. కుప్పంలో కూడా బంగారు గనులు ఉన్నాయని చెబుతున్నారు. వాటిని అందుబాటులోకి తెచ్చేలా కార్యాచరణ చేపడతాం. గత ప్రభుత్వం ప్రజల భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించింది. వివాదాల్లో ఉన్న భూములను పరిష్కరిస్తున్నాం. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు మిగతా 2లో

### 'మేము మంచివాళ్ళం కాబట్టే ఇరాన్‌కు వారం రోజుల విరామం ఇచ్చాం'

- ఇరాన్ మాజీ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జరుగుతున్నాయి.



ఇరాన్ మాజీ అత్యున్నత నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్ర మాలు జరుగుతున్నాయి. మిగతా 2లో

### అమెరికా కథనాలన్నీ అవాస్తవం: ఇజ్రాయెల్

- ఇరాన్ అగ్రనేతలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందంటూ ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం



శాంతి చర్చల్లో పాల్గొన్న ఇరాన్ కీలక నేతలను తాము హత్య చేయాలనుకున్నట్లు అమెరికా మీడియా ప్రచురించిన కథనాన్ని ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఆ వార్త పూర్తిగా మిగతా 2లో

### నిజమైన ప్రేమ కొండలను కదిలించడమే కాదు...
## ఎస్కలేటర్లను కూడా నిర్మిస్తుంది

**నారా లోకేష్‌కు దక్షిణ కొరియా ఆహ్వానం - వారం టూర్ !**

- భార్య మెట్లు ఎక్కలేకపోతోందని ఇంట్లోనే ఎస్కలేటర్ నిర్మించిన భర్త
- తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సత్తి శివ నారాయణ రెడ్డి వినూత్న ఆవిష్కరణ
- దక్షిణ కొరియా ప్రభుత్వ అధికారిక ఆహ్వానం మేరకు ఆయన జులై 5 నుంచి వారం రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్నారు.
- ఇటీవల ఢిల్లీలో దక్షిణ కొరియా రాయబారి లీ సియోంగ్-హోతో జరిగిన ప్రాథమిక చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన ఖరారైంది.



ఆంధ్రప్రదేశ్‌కు భారీగా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మరో కీలక విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. దక్షిణ కొరియా ప్రభుత్వ అధికారిక ఆహ్వానం మేరకు ఆయన జులై 5 నుంచి వారం రోజుల పాటు ఆ దేశంలో పర్యటించనున్నారు. మిగతా 2లో

### మీరు కట్టే ఆఫీసులకే రూ.50వేల కోట్లు అయితే..
# రైతులకు ఏం ఇస్తారు?

**అమరావతికి వెళ్తాం.. తగ్గేది లేదు.. భయపడేది లేదు**

- అమరావతిని అప్పుల కుప్పగా తయారు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు.
- భూములు ఇచ్చిన రైతులను చంద్రబాబు తీరని మోసం చేశారని అన్నారు. మీరు కట్టే ఆఫీసులకే రూ.50వేల కోట్లు అయితే.. రైతులకు ఏం ఇస్తారు? అంటూ ప్రశ్నించారు.




అమరావతిని అప్పుల కుప్పగా తయారు చేస్తున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ఆరోపించారు. భూములు ఇచ్చిన రైతులను చంద్రబాబు తీరని మోసం చేశారని అన్నారు. మీరు కట్టే ఆఫీసులకే రూ.50వేల కోట్లు అయితే.. మిగతా 2లో

### భారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గేది లేదు



**ఆ సంక్షోభంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు**

**రాజస్థాన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రారంభించారు.**

దేశ ఇంధన, పెట్రోకెమికల్ రంగంలో ఒక మైలురాయిని అధిగమిస్తూ.. బాలోత్రా జిల్లా పచ్‌పద్ర వద్ద ఏర్పాటు చేసిన మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోదీ ప్రారంభించారు. మిగతా 2లో

### బలూచిస్థాన్‌లో ఘోర ప్రమాదం.. 40 మంది దుర్మరణం

- పాకిస్థాన్ దక్షిణ పశ్చిమ రాష్ట్రం బలూచిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.



పాకిస్థాన్ దక్షిణ పశ్చిమ రాష్ట్రం బలూచిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు లోయలో పడిపోవడంతో 40 మంది మృతి చెందారు. మరో 8 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉదయం క్వెట్టా నుంచి దేశ రాజధాని మిగతా 2లో

- అల్లూరి జయంతి.. వైఎస్ జగన్ నివాళి
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ వెల్లడి
- మా ప్రభుత్వ హయాంలోనే జేఎస్‌డబ్ల్యూను ప్రాజెక్ట్ డెవలపర్‌గా ఖరారు చేశాం
- భూ కేటాయింపులు, పర్యావరణ అనుమతి సాధన, నీటి కేటాయింపులు, రోడ్ల సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాం
- అన్ని రకాల అనుమతులు వేగంగా ఇచ్చాం
- దాంతో మా హయాంలో పరిశ్రమ పనులు అత్యంత వేగంగా ముందుకు సాగాయి
- ఆ తర్వాత రెండేళ్లుగా ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచిపోవడం అత్యంత విచారకరం

### రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి కడప
# ఉక్కు పరిశ్రమ మైలురాయి

**వంగవీటి రంగాకు వైఎస్ జగన్ నివాళి**

**రోశయ్యకు వైఎస్ జగన్ నివాళి**

**స్వామి వివేకానంద వర్ధంతి.. వైఎస్ జగన్ నివాళి**



వైఎస్సార్ కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ (స్టీల్ ప్లాంట్) నిర్మాణ పనులు పునఃప్రారంభం కావడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ హర్షం వ్యక్తం చేశారు. జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్‌కు, ఆ సంస్థ బృందానికి ఆయన తన హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. రాయలసీమ పారిశ్రామికాభివృద్ధిలో ఇది ఒక చరిత్రాత్మక మైలురాయని.. స్థానిక యువతకు ఉపాధి, ఆర్థిక వృద్ధిని అందించే ఒక గొప్ప ఆశాకిరణం అంటూ శుక్రవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఉక్కుపరిశ్రమ పనులు ప్రారంభించిన ఫొటోను ఆ పోస్టుకు జత చేశారు. మిగతా 2లో

### కూటమి పాలనలో ఎన్నడూ లేనంత అభివృద్ధి, సంక్షేమం



- పంచాయతీకి రూ.2 కోట్లు
- వీబీ-జీ రామ్ జీ'తో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- పెనుకొండలో రూ.6.45 కోట్లతో దేవాలయాల మరమ్మతులు, నిర్మాణాలు
- రూ.8 కోట్ల టీటీడీ నిధులతో కల్యాణమండం, భజన మండళ్ల ఏర్పాటు మిగతా 2లో

### తాడేపల్లి నుంచి ఎంత డబ్బు అందుతోంది?



- రావణ్ కు మద్దతుగా నిలిచిన ప్రకాశ్ రాజ్
- కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ వరుస ట్వీట్లు
- రావణ్ తో ఉన్న చీకటి సంబంధాలు ఏమిటో చెప్పాలని డిమాండ్

యూట్యూబర్ ప్రశ్న రావణ్ (జోసెఫ్) అరెస్టుల పర్వంపై నటుడు ప్రకాశ్ రాజ్ చేసిన విమర్శలకు ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఘాటుగా బదులిచ్చారు. మిగతా 2లో

# కార్పొరేట్ల లాభాల కోసం రైతాంగాన్ని బలి చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**– రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలం**
**– స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి**
**– 29న ఢిల్లీలో రైతు సంఘాల జాతీయ సమావేశం**
**– ఆగష్టు 10న రైతాంగ సమస్యలపై జైల్ భరో కార్యక్రమం**
**– దేశ వ్యాప్తంగా రైతు ఉద్యమం తీవ్రతరం చేస్తాం**
**– అఖిల భారత కిసాన్ సభ (ఏ.ఐ కె.ఎస్ ) జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్**



ఏలూరు, నేటి శుభోదయ ::: దేశంలో కార్పొరేట్ల లాభాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలతో రైతాంగాన్ని లూటీ చేస్తున్నారని అఖిల భారత కిసాన్ సభ (ఏ.ఐ.కె.ఎస్ ) జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం డి.సి.ఎం.ఎస్ ఫంక్షన్ హాలు (బడా సుబ్బారెడ్డి, వై.జోయా నగర్)లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విజూ కృష్ణన్ తో పాటు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ,రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజూ కృష్ణన్ మాట్లాడుతూ దేశంలోని రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పనిచేస్తూ రైతుల ప్రయోజనాలను పూర్తిగా విస్మరిస్తున్నాయని విమర్శించారు.2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు అమలు చేయకపోవడం రైతాంగానికి చేసిన పెద్ద మోసమని అన్నారు.పంటల ఉత్పత్తి వ్యయం పెరుగుతున్నప్పటికీ రైతులకు కనీస మద్దతు ధరలు లభించడం లేదని, ఫలితంగా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారన్నారు. దేశవ్యాప్తంగా రైతులకు తగిన రుణ సదుపాయాలు అందడం లేదని, వ్యవసాయ సబ్సిడీలు కూడా సక్రమంగా అందడం లేదన్నారు. పంటల నష్టాలు పెరగడంతో అప్పులు, గిట్టుబాటు ధర లేక గడిచిన 12ఏళ్లలో 10లక్షలు మంది రైతులు ఆత్మహత్యలకు చేసుకున్నారని గుర్తు చేశారు. మహారాష్ట్ర, కర్ణాటక, తర్వాత స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉందని జాతీయ క్రైమ్ బ్యూరో నివేదిక వెల్లడించాయని వివరించారు.రైతుల ఆత్మహత్యలు నివారణ చర్యలు చేపట్టడంలో పాలకులు విఫలమయ్యాయని విమర్శించారు. అభివృద్ధి పేరుతో రైతుల భూములను బలవంతంగా సేకరిస్తూ, పారిశ్రామిక కారిడార్లు, రహదారులు,ప్రత్యేక ప్రాజెక్టుల పేరుతో కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో లక్షా అరవై వేల ఎకరాల భూమి కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం,పునరావాసం కల్పించకుండా వారి జీవనాధారాన్ని దెబ్బతీస్తున్నారని చెప్పారు.కోవిడ్-19 సమయంలో దేశ ప్రజలపై కఠినమైన లాక్‌డౌన్ విధించిన కేంద్ర ప్రభుత్వం, అదే సమయంలో కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగించే విధానాలను వేగవంతం చేసిందని విజూ కృష్ణన్ విమర్శించారు. రైతులకు తీవ్ర నష్టం కలిగించే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకురావడంతో దేశవ్యాప్తంగా రైతాంగం ఏడాదిన్నర పాటు చారిత్రాత్మక పోరాటం నిర్వహించాల్సి వచ్చిందన్నారు. ఆ ఉద్యమంలో 736 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. రైతాంగ పోరాటాల ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం ఆ చట్టాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చిందన్నారు.కార్మికుల దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించిన హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీల ఐక్య పోరాటాలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. స్వేచ్ఛా వాణిజ్యం పేరుతో విదేశాల నుండి నూనెగింజలు, పత్తి, మొక్కజొన్న, పాల ఉత్పత్తులు తదితర వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులకు ప్రోత్సాహం ఇస్తూ సుంకాలను తగ్గించడం లేదా ఎత్తివేయడం వల్ల దేశీయంగా రైతాంగం తీవ్రంగా నష్టపోతోందన్నారు. దేశంలో రైతులు పండించిన పంటలకు మార్కెట్ లేకుండా చేస్తూ కార్పొరేట్ దిగుమతి వ్యాపారాలకు లాభాలు చేకూర్చే విధానాలను ప్రభుత్వం అనుసరిస్తోందని ఆరోపించారు.రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభానికి పరిష్కారంగా స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, పంటల ఉత్పత్తి వ్యయంపై 50 శాతం అదనంగా కలిపి చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల అప్పులను మాఫీ చేయాలని, రైతు ఆత్మహత్యలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, భూసేకరణలో రైతుల హక్కులను రక్షించాలని విజు కృష్ణన్ డిమాండ్ చేశారు.

### - 29న ఢిల్లీలో రైతు సంఘాల జాతీయ సమావేశం

ఈనెల 29న ఢిల్లీలో సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలతో జాతీయ స్థాయి సమావేశం జరుగుతుందని తెలిపారు.దేశ వ్యవసాయాన్ని, రైతాంగాన్ని కాపాడేందుకు రైతులు, కార్మికులు, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు.రైతాంగ సమస్యలపై ఆగష్టు 10న రైతుల జైల్ భరో కార్యక్రమం నిరహిస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ మాట్లాడుతూ మోడీ రైతు వ్యతిరేక విధానాలను చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా రైతు అప్పులలో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానంలో ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం చిన్న మధ్యతరగతి ప్రాజెక్టులు, లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం కోసం రూ 12వేల కోట్లు కేటాయిస్తే 7లక్షలు ఎకరాలకు సాగు నీరు అందుతుందని ఆయన సూచించారు. వాతావరణ మార్పులతో సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాని వాపోయారు. ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వ అధీనంలోనే విత్తనపరిశోధన అవసరమన్నారు.విత్తనాల పరిశోధన ప్రయివేట్ కంపెనీ లకు ఇవ్వడం వల్ల పంటల దిగుబడి తగ్గిందన్నారు. మార్కెట్ లో రైతులు పండించిన పంటలకు ధర ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వం తగ్గిస్తుందని పెట్టుబడులు కోసం వడ్డీ, మైక్రో ఫైనాన్స్ లతో వ్యవసాయం చేస్తున్నారని ప్రభుత్వం రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టడం అత్యవసరమని డిమాండ్ చేశారు.రైతాంగ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## రైల్వే ట్రాక్‌పై ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని సకాలంలో రక్షించిన పెందుర్తి పోలీసులు..!!

**మానవత్వాన్ని చాటిన ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆజ్వర్యంలోని పోలీసు బృందం**



( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి పోలీసులు మరోసారి తమ మానవత్వాన్ని, సేవాభావాన్ని చాటుకుంటూ ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడారు.ఆదివారం తెల్లవారుజామున సుమారు 02:30 గంటల సమయంలో, పెందుర్తి రైల్వే స్టేషన్ మాస్టర్ ద్వారా పెందుర్తి పోలీసులకు సమాచారం అందింది. పెందుర్తి సిక్స్ లేన్ హైవే బ్రిడ్జి సమీపంలో రోడ్డుకు సుమారు అర కిలోమీటరు దూరంలో ఉన్న రైల్వే ట్రాక్‌పై ఒక వ్యక్తి తీవ్ర గాయాలతో పడిఉన్నట్లు లోకో పైలట్ గుర్తించి స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించగా, వెంటనే ఆ సమాచారాన్ని పెందుర్తి పోలీసులకు తెలియజేశారు.ఆ సమయంలో ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ నైట్ రౌండ్స్‌లో ఉండగా సమాచారం అందడంతో ఎటువంటి ఆలస్యం చేయకుండా పోలీసు సిబ్బందిని అంబులెన్స్‌తో సంఘటనా స్థలానికి పంపించారు. సంఘటన స్థలానికి వాహనం వెళ్లే అవకాశం లేకపోవడంతో, పోలీసులు స్ట్రెచర్‌ను భుజాన మోసుకుంటూ సుమారు అర కిలోమీటరు నడిచి రైల్వే ట్రాక్ వద్దకు చేరుకుని, గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని అత్యంత జాగ్రత్తగా రక్షించి రోడ్డుపైకి తీసుకువచ్చి అంబులెన్స్ ద్వారా వెంటనే కింగ్ జార్జ్ ఆసుపత్రి (కే జి హెచ్ ), విశాఖపట్నంకు తరలించి అత్యవసర చికిత్స అందేలా చేశారు. పోలీసుల సకాల చర్యల వల్ల అతని ప్రాణాలు రక్షించబడ్డాయి.తదుపరి విచారణలో, గాయపడిన వ్యక్తి దున్నా తిలక్ (35 సంవత్సరాలు), పాతపట్నంకు చెందినవాడిగా గుర్తించారు. ఉద్యోగ అన్వేషణ నిమిత్తం విశాఖపట్నం నుండి పాతపట్నం వెళుతుండగా, ప్రయాణిస్తున్న రైలులో నుంచి ప్రమాదవశాత్తు జారి పడినట్లు తెలిసింది.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని తమ సొంత కుటుంబ సభ్యుడిలా భావించి, తమ పరిధి కాకపోయినా మానవత్వంతో వెంటనే స్పందించి అతని ప్రాణాలను కాపాడిన పెందుర్తి పోలీసుల సేవలను స్థానిక ప్రజలు అభినందించారు. ప్రజల ప్రాణ రక్షణే పోలీసుల తొలి బాధ్యత అనే నినాదాన్ని పెందుర్తి పోలీసులు మరోసారి కార్యరూపంలో చూపించారు.

## అల్లూరి దేశభక్తి యువతకు ఆదర్శం..!!

**– అల్లూరి సీతారామరాజు దేశభక్తికి,త్యాగానికి, ధైర్యానికి ప్రతీక అని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్ భాగ్యలక్ష్మి అన్నారు.**



( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో అల్లూరి జయంతి సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ - అల్లూరి సీతారామరాజు విశాఖ మన్యంలో చేసిన పోరాటాలు భారత దేశ స్వతంత్ర చరిత్రలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అల్లూరి జీవిత చరిత్ర పై మరియు పోరాటాలపై జాతీయ సేవా పథక వలంటీర్లకు సదస్సును, క్విజ్ పోటీని నిర్వహించారు. క్విజ్ పోటీలో విజేతలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. సదస్సు నిర్వాహకులకు, క్విజ్ పోటీ విజేతలకు ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జాతీయ సేవా పథక ప్రోగ్రాం అధికారులు వై. అనసూయదేవి, అంజలీదేవి, సంధ్యారాణి, నదియా మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

## గాజువాకలో ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలు..




( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) పేదల ఇల్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేపట్టి ప్రత్యర్థుల చేత హత్యకు గురైన ప్రముఖ కాపు సంఘ సేవకులు వంగవీటి మోహన రంగా వారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు శ్రీకృష్ణ దేవరాయ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షుడు కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. కాపు సంఘం నాయకులు కొసిరెడ్డి గణేష్ అధ్యక్షతన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జోహార్ వియం రంగా జోహార్ అంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ పేదల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో ప్రత్యర్థులు హత్య చేసారని అన్నారు. వారి హత్యకు నిరసనగా విజయవాడలో జరగిన అల్లర్లలో 42 మంది మృతి చెందారని అన్నారు. కొన్ని నెలల పాటు విజయవాడ గుంటూరు జిల్లాలో ఖర్ఫ్యూ విధించిన విషయాన్ని గుర్తు చేసారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## ఘనంగా కీ" శ్రీ అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలు..

**– మన్యం వీరుడు లికీ" శ్రీ అల్లూరి సీతారామరాజు 129వ జయంతి వేడుకలు..**



( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో సీతమ్మదార అల్లూరి సీతారామరాజు వారి విగ్రహం వద్ద ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా అల్లూరి సీతారామరాజు వారి విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ, అల్లూరి సీతారామరాజు వారు బ్రిటిష్ పాలనకు ధైర్యంగా ఎదిరించి ఆదివాసీల హక్కులు, దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానీయుడని కొనియాడారు. ఆయన దేశభక్తి, ధైర్యసాహసాలు, త్యాగనిరతి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మహానీయుల జయంతిని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ద్వారా వారి ఆశయాలకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని తెలిపారు. అల్లూరి సీతాఈ కార్యక్రమంలో సమన్వయకర్తలు తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, నియోజకవర్గ పరిశీలకులు జహీర్ అహ్మద్, పేడాడ రమణి కుమారి పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు రొంగలి జగన్నాధం, సతీష్ వర్మ, జోన్ వెస్లీ , పళ్ళ దుర్గ , జి వి రామ్ చంద్ర రావు , రమణి రెడ్డి , సేనాపతి అప్పారావు , ద్రోణం రాజు శ్రీ వాత్సవ్ , జిలకర్ర నాగేంద్ర , అనిల్ కుమార్ రాజు , పివి సురేష్ , తాడి జగన్నాధరెడ్డి, ఏం.సునీల్ , శ్రీదేవి వర్మ , కర్రి రామ్ రెడ్డి , మారుతీ ప్రసాద్ , సనపల రవింద్ర భరత, మనోజు గోదాబా , రాయపు రెడ్డి అనిల్ కుమార్ , దేవర కుండా మార్కదేయలు , బొండ ఉమా , ఎం.డి షరీఫ్ , సత్యనారయణ, రెయ్యి వెంకటరమణ , సాడి పద్మా రెడ్డి , వావిలపల్లి ప్రసాద్, పిల్ల సుజాత, అల్లంపల్లి రాజ బాబు , బిపిఎన్ కుమార్ జైన్ , బాబ్జి . అద్దాల కృపాజ్యోతి , దేవుడు మాస్టర్ , రాయుడు శ్రీను , జగ్గుపల్లి నరేష్ , బి.గోవింద్ , హరికృష్ణ , గంగ మహేష్, కేశవ రెడ్డి , కళ్యాణ్, జక్కంపూడి. సత్యనారాయణ, బిశెట్టి ప్రసాద్ , శ్రీనివాస్ రెడ్డి , ఎరంశెట్టి శ్రినువాస్ రావు , లాలం వేణు, దమయంతి , పోనాడ అప్పారావు, రత్నం, రాఘువలు , రాజు , సంపంగి సురేష్, మువ్వల సంతోష్ , అప్పన్న , బద్రి , సారిపల్లి సతీశోష్ , పప్పలసునీత, శ్రవణ్, పద్మ శేఖర్, తిరుమల రావు, శివరాం, సీపాన రాము, కండిపల్లి శ్రీను, రమేష్, మరియు కార్యకర్తలు, మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో

**– బీ.ఎల్.ఏ లు, పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలి..**
**– ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని..**
**– ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అమూల్యమైనది..**
**– వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ కె.కె రాజు**



( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సమన్వయకర్తలు, పార్టీ ముఖ్య నాయకులతో విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షుడు శ్రీ కె.కె రాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఒక్కో బీఎల్ఏ (బూత్ లెవెల్ ఏజెంట్ ) గరిష్టంగా 50 మంది ఫారంలు సమర్పించవచ్చు బి.ఎల్.ఏ తమకు కేటాయించిన ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన ఫారాల సేకరణలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.జూలై 10న తొలగింపుకు ప్రతిపాదించిన ఓటర్ల ముసాయిదా (డ్రాఫ్ట్) జాబితాను బీఎల్ఏలకు అందజేస్తారని, ఆ జాబితాపై ఐదు రోజులలోపు అభ్యంతరాలు లేదా వివరణలు సమర్పించే అవకాశం ఉంటుందని తెలిపారు. తమ పరిధిలోని ఓటర్ల పేర్లు జాబితాలో ఉంటే వెంటనే వారిని సంప్రదించి అవసరమైన వివరాలను సేకరించి ఎన్నికల అధికారులకు అందించాలని సూచించారు. అనంతరం విడుదలయ్యే తాజా జాబితాను కూడా క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.జూలై 4, 5 తేదీల్లో అన్ని సచివాలయాల్లో ప్రత్యేక ఎస్ ఐ ఆర్ శిబిరాలు నిర్వహిస్తున్నందున, పార్టీ కార్యకర్తలు ప్రజలను ఆయా శిబిరాలకు తీసుకువెళ్లి అవసరమైన సేవలు పొందేలా సహకరించాలని కోరారు. ప్రతి సచివాలయంలో హెల్ప్ డెస్కులు, ఈఆర్వో/ఏఈఆర్వో కార్యాలయాలు, 1950 హెల్ప్‌లైన్‌తో పాటు "బుక్ ఏ కాల్ విత్ బి ఎల్ ఓ " సౌకర్యం కూడా అందుబాటులో ఉందని, అవసరమైతే ఈ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు."ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది. కాబట్టి పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేసి ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ఒక్క ఫారం కూడా పెండింగ్‌లో లేకుండా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని" విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల దేవన్ రెడ్డి, మొల్లి అప్పారావు, నియోజకవర్గ పరిశీలకులు జహీర్ అహ్మద్, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రొంగలి జగన్నాధం, కొండా రాజీవ్ గాంధీ, జోన్ వెస్లీ, ద్రోణంరాజు శ్రీవాత్సవ్, జీలకర్ర నాగేంద్ర, అనిల్ కుమార్ రాజు, పి.వి. సురేష్, సునీల్, కర్రి రామ్ రెడ్డి, మారుతీ ప్రసాద్, మనోజు గోదాబా, రాయపు రెడ్డి అనిల్ కుమార్, దేవరకొండ మార్కండేయులు, బొండ ఉమా, ఎం.డి. షరీఫ్, సత్యనారాయణ, సాడి పద్మా రెడ్డి, పిల్ల సుజాత, దేవుడు మాస్టర్, జగ్గుపల్లి నరేష్, బి. గోవింద్, కళ్యాణ్, జై. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యక్తికి అండగా నిలిచిన పెందుర్తి పోలీసులు..!!

**– మానవత్వాన్ని చాటిన తక్షణ స్పందన**



( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో, గవర జగ్గయ్యపాలెం గ్రామం నుండి 112 అత్యవసర సేవకు ఒక వ్యక్తి మతిస్థిమితం లేకుండా గ్రామంలో తిరుగుతూ స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాడని సమాచారం అందింది.ఈ సమాచారాన్ని అందుకున్న వెంటనే పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది ఎటువంటి ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకుని, సదరు వ్యక్తిని సురక్షితంగా అదుపులోకి తీసుకుని అతని ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అతని వ్యక్తిగత వివరాలను సేకరించగా, అతను దులేసర్ (26), ఒడిశా రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.సదరు వ్యక్తికి తక్షణ వైద్య సహాయం అవసరమని గుర్తించిన పోలీసులు, మానవతా దృక్పథంతో స్పందించి విశాఖపట్నం ప్రభుత్వ మానసిక వైద్యశాల అధికారులతో సమన్వయం చేసి, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం--2017 (మెంటల్ హెల్తకేర్ యాక్ట్ , 2017) సెక్షన్ 100 ప్రకారం చికిత్స మరియు సంరక్షణ కోసం ఆసుపత్రిలో చేర్పించారు.సమస్యను కేవలం శాంతిభద్రతల కోణంలో కాకుండా, మానవతా దృక్పథంతో స్పందించి ఒక నిరాశ్రయ, మానసిక అస్వస్థతతో బాధపడుతున్న వ్యక్తికి వైద్య సహాయం అందేలా చేసిన పెందుర్తి పోలీసుల తక్షణ చర్యలను స్థానిక గ్రామస్తులు, ప్రజలు అభినందించారు.ప్రజలకు విజ్ఞప్తి: మీ పరిసర ప్రాంతాల్లో మతిస్థిమితం కోల్పోయి సంరక్షణ అవసరమైన వ్యక్తులు కనిపించినా లేదా సహాయం అవసరమైన పరిస్థితులు ఎదురైనా, వెంటనే 112 అత్యవసర సేవకు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించండి. పోలీసు శాఖ మానవతా దృక్పథంతో స్పందించి అవసరమైన సహాయాన్ని అందిస్తుంది.

## ఆరిలోవ సీఐగా ఎస్. శ్రీనివాస్ బదిలీ..!!

**– ప్రతిభకు గుర్తింపుగా పోస్టింగ్ జిల్లా ఎస్పీ**



( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) పోలీసింగ్‌లో విశేష ప్రతిభ కనబరిచిన బొబ్బిలి రూరల్ సర్కిల్ సీఐ ఎస్. శ్రీనివాస్‌ను విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆరిలోవ సీఐగా బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఐపీఎస్ తెలిపారు. విజయనగరం జిల్లాలో ప్రజలకు నిబద్ధతతో సేవలందించి, సమర్థవంతమైన పోలీసింగ్‌తో మంచి గుర్తింపు పొందిన ఎస్. శ్రీనివాస్‌కు ఈ పోస్టింగ్ ఆయన ప్రతిభకు నిదర్శనమని ఎస్పీ పేర్కొన్నారు. ఇదే సేవా స్ఫూర్తితో ఆరిలోవ పరిధిలోని ప్రజలకు కూడా ఉత్తమ సేవలు అందించి, పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే కొత్త బాధ్యతల్లో విజయవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.

## బంధాలు ఎన్నున్నా ఓ ఆడబిడ్డ.. అను లఘు చిత్రం షూటింగ్ ప్రారంభించిన...

**– ఏకుల వెంకటేష్ గౌడ్,**



( నేటి శుభోదయ : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) గాజువాక ఉడాకోలానీ లో జి ఆర్ కే మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో " బంధాలు ఎన్నున్నా ఓ ఆడబిడ్డ " లఘు చిత్రం షూటింగ్ ఘనంగా ప్రారంభం అయింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చేసిన ఉత్తరాంధ్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు : ఏకుల వెంకటేష్ గౌడ్ విచ్చేసి తొలిత క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గేదెల ఈశ్వర్ దర్శకత్వంలో వస్తున్న కుటుంబ కథ చిత్రం "బంధాలు ఎన్నెన్నో ఓ ఆడబిడ్డ " మంచి కుటుంబం కథ సారాంశంతో నిర్మిస్తున్న చిత్రం. ఈ చిత్రం మంచి విజయం కావాలని దర్శక నిర్మాతలను నటీనటులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో జి ఆర్ కె మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో మంచి కుటుంబం కదా చిత్రాలు తీయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిరసపెల్లి నూకరాజు కుమారి రమా ఊకూటి నాని వెంకట్ సిరసపెల్లి వెంకటరమణ ఎం.మనోహర్ . అప్పల రాజు . జగ్గారావు రవిశెట్టి కాకి లోకేష్ దివ్యతేజ నాగమణి అలేఖ్య మహేష్ ఈ కార్యక్రమానికి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రశ్నిస్తే కక్షసాధింపులెందుకురాష్ట్రానికి రాష్ట్రపతి వస్తే సీఎం రిసీవ్ చేసుకోరా

**– దళిత మహిళను చంద్రబాబు కించపర్చారు శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఫైర్**

**– విశాఖపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ**

**– రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా లేదా**

**పాలన గాలికొదిలేసి, ప్రశ్నించే వారిపై వేధింపులు**

**మీ పాలనతో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు**

**జగన్ శంఖుస్థాపన చేసిన ప్లాంట్ కు మళ్లీ భూమిపూజా**

**బొత్స సత్యనారాయణ ధ్వజం**

**– గిరిజన మహిళను చంద్రబాబు అవమానించారు**

**విశాఖ వస్తే రిసీవ్ చేసుకునే తీరిక లేదా**

**– సీఎం రాష్ట్రంలోనే ఉండి కూడా రాలేదు మహిళల్ని కించపరిచిన చంద్రబాబు బొత్స సత్యనారాయణ మండిపాటు**



( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) రాష్ట్రంలో ప్రజల బాగోగుల్ని చూసుకోవాల్సిన ప్రభుత్వం, పాలనను గాలి కొదిలేసి, ప్రశ్నించే వారిపై కక్షసాధింపులకు దిగుతోందని యూట్యూబ్ జర్నలిస్టులు రావణ్, కేవీ రెడ్డి అరెస్టులే ఇందుకు నిదర్శమని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ విశాఖలో మండిపడ్డారు. తొలి గిరిజన మహిళా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాష్ట్రానికి వస్తే రిసీవ్ చేసుకునేందుకు కూడా చంద్రబాబుకు తీరిక లేదా అని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. తద్వారా మహిళల్ని చంద్రబాబు కించపర్చారని ఆయన ఆక్షేపించారు.

ప్రెస్ మీట్లో బొత్స సత్యనారాయణ ఇంకేమన్నారంటే..

ప్రశ్నించిన వారిపై కూటమి సర్కార్ కక్షసాధింపులు

అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా ప్రజల బాగోగుల గురించి ఆలోచించాల్సిన ప్రభుత్వం దురదృష్టవశాత్తూ ఆలోచన లేకుండా పోతోంది. ఎంతసేపూ రావణ్, కేవీ రెడ్డి వంటి యూట్యూబర్లు, జర్నలిస్టులపై కక్షసాధింపులకే పరిమితం అవుతున్నారు. రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి, లాకప్ డెత్ లు జరుగుతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో విషజ్వరాలతో జనం నరకం అనుభవిస్తున్నారు. రైతులు ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారు. యూరియా దొరకని పరిస్థితులు ఉన్నాయి. ఇవన్నీ వదిలేసి ప్రశ్నించే వ్యక్తుల్ని టార్గెట్ చేసే పనిలో ఉన్నారు. నాకు హోంమంత్రి ఇస్తే నీ సంగతి తేల్చేస్తా అని ఒకరు అంటుంటే, అసలు హోంమంత్రి తనను ప్రశ్నించిన వారిని టార్గెట్ చేస్తుంటే, శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన శాఖ చూస్తున్న ముఖ్యమంత్రి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ రాష్ట్రంలో పర్యటనలకే పరిమితం అవుతున్నారు. జరిగిపోయిన వాటికే మళ్లీ మళ్లీ శంఖుస్థాపనలు, భూమిపూజలు చేసుకుంటున్నారు. ప్రజల సమస్యల్ని మాత్రం గాలికొదిలేశారు. రెండేళ్ల పాలన దాటిపోయింది. రాష్ట్రంలో ఈ కార్యక్రమం చేశామని గర్వంగా చెప్పుకోవడానికి ఒక్కటైనా ఉందా ? జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడో శంఖుస్థాపన చేసిన స్టీల్ ప్లాంట్ కు రెండేళ్లుగా మౌనంగా ఉండిపోయి ఇప్పుడు మళ్లీ భూమిపూజలు చేస్తున్నారు.

### రాష్ట్రంలో పాలన గాలికొదిలేశారు

ఎంతసేపూ జగన్మోహన్ రెడ్డి గారితో పాటు వైఎస్సార్సీపీ నాయకుల మీద ప్రభుత్వం వ్యక్తిగత దూషణలకే పరిమితం అవుతోంది. ఈ రెండున్నరేళ్లలో మూడు లక్షల కోట్లకు పైగా అప్పులు తెచ్చారు. ఏం చేశారంటే చెప్పుకోవడానికి ఒక్కటీ లేదు. పెన్షన్ పెంపు మినహా మరే కొత్త పథకం అమలు చేయలేదు. ఈ డబ్బంతా ఎటు పోయిందో తెలియదు. మహిళల్ని బస్సులు ఎక్కించారు కానీ సున్నా వడ్డీలు మాత్రం ఎగ్గొట్టారు. ఆ బస్సులు సైతం స్థానికంగా తిరగడానికి మాత్రమే, దూర ప్రాంతాలకు కాదు. కేంద్ర విద్యామంత్రి స్కూళ్లకు వచ్చి డిజిటల్ క్లాస్ రూమ్ లు చూసి ప్రశంసించారంటే కారణం జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలే. కూటమి ప్రభుత్వం విద్యార్దులకు ఇంకా స్కూల్ కిట్లే ఇవ్వలేదు. అమరావతిలో అవినీతి జరుగుతోంది, మావిగనే మా విధానం అని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి చెప్పారు. అది నిజం. రాజధాని అంటే హైదరాబాద్. ఉమ్మడి రాష్ట్రానికి రాజధానిగా ఉన్న హైదరాబాద్ ఎన్ని లక్షల చదరపు మీటర్లో ఉందో చూడండి. అంత పెద్ద రాజధాని. అమరావతి మాత్రం గీత గీసుకుని కూర్చున్నట్లుంది. అందుకే మావిగన్ ను జగన్మోహన్ రెడ్డి తెరపైకి తెచ్చారు.

### మహిళా రాష్ట్రపతిని ఆహ్వానించే తీరిక లేదా

గిరిజన మహిళ రాష్ట్రపతి అయిందంటే మేం అంతా సంతోష పడ్డాం. కానీ ఇప్పుడు ఆమె రాష్ట్రానికి వస్తే స్వాగతం చెప్పకపోవడానికి ముఖ్యమంత్రి వెళ్లకపోవడం మహిళల్ని కించపర్చడం కాదా రాష్ట్రపతిని స్వాగతించి వెళ్లిపోవచ్చు కదా. గవర్నర్, ముఖ్యమంత్రి ప్రోటోకాల్ ప్రకారం కచ్చితంగా వెళ్లాలి. ఆరోగ్యం బాగోలేకపోతే అది వేరు. కానీ రాష్ట్రంలోనే ఉండి చంద్రబాబు వెళ్లలేదు. అదే సమయంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రితో ఇక్కడి ఉపముఖ్యమంత్రి మీటింగ్ లో ఉన్నారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వారు వచ్చినప్పుడు గౌరవించాలన్న మర్యాద కూడా లేదు. వీళ్లు రాష్ట్రం గురించి, న్యాయం, ధర్మం గురించి, గౌరవాల గురించి బాధపడిపోతూ ఉంటారు. పాలన గాలికొదిలేసి ఎంతసేపూ కక్షసాధింపులకు దిగుతున్నారు. వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడితే అప్పుడు చర్యలు తీసుకోవాలి కానీ భావప్రకటన స్వేచ్ఛనే కాలరాస్తామంటే ఎలా అవే మాటలు మనం మాట్లాడితే ఒప్పు, ఇతరులు మాట్లాడితే తప్పంటే ఎలా అని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

### అనంతరం మీడియా ప్రశ్నలకు సమాధానమిస్తూ బొత్స సత్యనారాయణ..

గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు తన స్థలంలో వైఎస్సార్సీపీ ఆఫీసు కట్టారని రెండేళ్ల తర్వాత ఇప్పుడు ఆరోపణలు చేయడం ఏంటి ? గవర్నర్ పదవే ఆయనకు చివరిది. రాజ్యాంగ పదవిలో ఉంటూ గౌరవం ఎందుకు తగ్గించుకుంటున్నారు? చంద్రబాబు విశాఖలో సింగపూర్ టౌన్ షిప్ ను అక్కడి మీ పార్ట్ నర్స్ తో కడతారా లేక అక్కడి ప్రభుత్వంతో కడతారా చెప్పాలి. గతంలో అమరావతిలో సింగపూర్ సహకారంతో ఏదో చేస్తానన్నారు. మేం అధికారంలోకి వచ్చాక అక్కడి ప్రభుత్వాన్ని అడిగితే మాకూ, దీనికీ ఎలాంటి సంబంధం లేదని చెప్పి వెళ్లిపోయారు. అందుకే ఇప్పుడు సింగపూర్ టౌన్ షిప్ ఎవరి సహకారంతో చేపడుతున్నారో చంద్రబాబు సమాధానం చెప్పాలి. రాష్ట్రంలో ఎస్ఐఆర్ నమోదు 36 శాతం దాటలేదు కాబట్టి, గడువు మరో నెల పొడిగించాలని ఎన్నికల సంఘాన్ని కోరుతున్నాం.ఈ సమావేశంలో శాసన మండలి సభ్యులు సురేష్ , మాజీ శాసన సభ్యులు కరణం ధర్మ శ్రీ , సమన్వయ కర్త మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో అభివృద్ధి ఎండమావే

**– కార్పొరేట్లకు, ప్రభుత్వానికి రైతులే సబ్సిడీ చెల్లింపు**

**– పరిశ్రమలు స్థాపించని భూములలో వ్యవసాయం పున : ప్రారంభానికి సంసిద్ధం కావాలి. రైతుల సమస్యల పరిష్కారానికి రైతు సంఘం కేంద్రం కావాలి**

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర పూర్వ కార్యదర్శి వి. శ్రీనివాసరావు**




ఏలూరు, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న ప్రచారం పూర్తిగా ఎండమావేనని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర పూర్వ కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా గ్రామస్థాయి నుంచి విశాల పోరాటాల ఐక్యవేదికకు నాంది పలకాలని, ఈ పోరాటాలలో యువతను భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు.ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం 23వ మహాసభలు మూడవ రోజు అయిన ఆదివారం ఏలూరులోని డీసీఎంఎస్ ఫంక్షన్ హాల్ లో అత్యంత విజయవంతంగా జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగం, రైతుల ఉనికి ప్రమాదం లో ఉన్నాయని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు.సాగు భూముల నుంచి రైతులను దూరం చేసే కుట్ర జరుగుతుంది అని వివరించారు.పాలకుల విధానాల ఫలితంగా ముందుకు వచ్చిన భూ సమస్యలు, పండించిన పంటలకు ధర లేకపోవడం, పి పి పి పేరుతో సాగునీటి వ్యాపారం వంటివి ఉరితాడులా మారుతున్నాయని తెలిపారు. మరోవైపు పరిశ్రమల ఏర్పాటు పేరుతో ప్రభుత్వం సేకరించిన భూములలో ఇప్పటికీ ఏ ఒక్క పరిశ్రమ ఏర్పాటు చేయలేదని, ఏ ఒక్కరికి ఉద్యోగం కల్పించలేదని అన్నారు. అభివృద్ధి అంటే ప్రజల ఆస్తి, ఆదాయం పెరగాలని వివరించారు. కానీ పూర్తి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. రైతుల నుంచి సేకరించిన భూములకు అనేక చోట్ల ఇప్పటికీ పరిహారం చెల్లించలేదని అన్నారు. అటువంటి భూముల్లో ప్రభుత్వం ఆరు నెలల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయించకపోతే ఆ భూములను దున్ని తిరిగి సాగులోకి తెస్తామని రైతు సంఘం తేల్చాలని పిలుపునిచ్చారు. సహకార సంఘం లోని షుగర్ ఫ్యాక్టరీలు, పాల డైరీలతో పాటు స్పిన్నింగ్ మిల్లులు మూతపడడానికి పాలకుల అనుసరిస్తున్న విధానాలేనని వివరించారు. ప్రస్తుతం ఆ భూములను దోచుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. గత వైఎస్ఆర్సిపి, ప్రస్తుత టిడిపి లకు దోచుకోవటంలోనే పోటీ అని అన్నారు. సహకార రంగంతోనే ఉమ్మడి అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో సహకార సంఘం రక్షించుకోవాలని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి రైతు సంఘం కేంద్రం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని రైతులే కార్పొరేట్లకు ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సబ్సిడీ ఇస్తున్నారని, కానీ పాలక ప్రభుత్వాలు పూర్తిగా భిన్నమైన ప్రకటనలు చేస్తున్నాయని వివరించారు. విద్యుత్ లాభదాయకమైన ఉత్పత్తి అని, రైతుల నుంచి సేకరించిన భూములకు ఎకరాకు ఏడాదికి కేవలం రూ. 30 వేలు చెల్లించి, సోలార్ విద్యుత్ ఏర్పాటుతో ప్రతి నెల నాలుగు నుంచి ఐదు లక్షల వరకు అదాని, ఇతర కార్పొరేట్ కంపెనీలు లాభపడుతున్నాయని అన్నారు. ఈ కాలంలో రైతులు అక్షరాల 2.40 లక్షల కోట్లు నష్టపోయారని అన్నారు. రైతుల నుంచి జరుగుతున్న ఈ దోపిడీపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో భూ సమస్య ప్రధానమైన సమస్యగా ఉందన్నారు.ప్రభుత్వాలను కార్పొరేట్ కంపెనీలు నడిపిస్తున్నాయని, ఆ కంపెనీలకు అనుకూలమైన విధానాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని అన్నారు. రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు చుట్టూ జరిగే ఈ దోపిడీలో గ్రామాల్లో భూస్వాములు, పెత్తందారులు కీలక భూమిక పోషిస్తున్నారు అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రైతు సంఘంపై మరింత బాధ్యత ఉందని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద,మధ్య తరగతి రైతులతో పాటు, వివిధ రకాల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ పేదల ఉమ్మడి ప్రయోజనాల కోసం విశాల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటాలలో యువతను భాగస్వాములు చేయాలని అన్నారు. ప్రశ్నిస్తేనే రైతుల సమస్యలు పరిష్కార సాధ్యమని, బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా కరేడు, నక్కపల్లి తదితరుల ప్రాంతాల్లో జరిగిన ఉద్యమాలు భవిష్యత్తు పోరాటాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అక్రమ అరెస్టులు, రౌడీ షీట్లు, పీడీ యాక్టులకు సైతం భయపడకుండా ఎదిరించి నిర్వహించిన పోరాటాలలో ప్రభుత్వమే వెనక్కి తగ్గిందని గుర్తు చేశారు. ప్రజా బాహుల్యంలో, అధికార పార్టీకి ప్రజా పునాది కదిలిపోతుంది అనే భయం వెంటాడిందని అన్నారు. ఒంగోలులో పొగాకు రైతులకు ఆందోళన ఫలితంగా ఎట్టకేలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిగొచ్చి కేజీకి రూ 200 కల్పించాలని చెప్పినప్పటికీ, నేటికీ అమలకు నోచుకోలేదని, పాలకులకు సిగ్గుందా..? అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. పోలవరం- బనకచర్ల, పోలవరం- నల్లమల సాగర్, తాజాగా గోదావరి - సోమశిల, మహానది- కావేరి అంటూ పాలకులు చేస్తున్న ప్రకటనలో దుర్నీతిని ఎండగట్టారు. బెంగళూరులోని ఇండస్ట్రియల్ కారిడార్ లోని పరిశ్రమలకు సాగునీటిని దోచిపెట్టె ప్రయత్నంలో భాగమేనని అన్నారు. చెరువులు రిజర్వాయర్లు వంటివి ప్రైవేట్ కి ఇచ్చి ప్రజలకు దూరం చేయబోతున్నారని వివరించారు. రాష్ట్ర అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, చిన్న చిన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిజెపి, ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంస్థలు కులం మతం పేరుతో ప్రజల మధ్య ఐక్యతను చీల్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ , సార్ పేరుతో జరుగుతున్న సర్వేలో గ్రామస్థాయిలో ఏ ఒక్కరు ఓటు కోల్పోకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సర్వే వెనక కార్పొరేట్ కమ్యూనల్ అజెండా ఉందని వివరించారు. ఓట్ల సంఖ్య తగ్గితే ఎన్నికలు ఖర్చు తగ్గించుకోవచ్చని కార్పొరేట్ సంస్థలు, మైనార్టీల కు ఓట్లు దూరం చేయడం ద్వారా తేలికగా తిరిగి అధికారంలోకి రావచ్చని బిజెపి కుట్ర దాగి ఉందని అన్నారు. ప్రశ్నిస్తేనే రైతుల సమస్యలు పరిష్కార సాధ్యమని, రాబోయే రోజుల్లో విశాల రైతు ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వై. కేశవరావు, మార్రాపు సూర్యనారాయణ, కె. శ్రీనివాస్, వివిధ జిల్లాల నుండి వచ్చిన 500 మంది రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.



## బిజెపి మాజీ ఎంపి శ్రీ జీవీఎల్ నరసింహారావు చాయ్ పే చర్చా



( నేటి శుభోదయ జులై : 06 విశాఖపట్నం జిల్లా చీఫ్ బ్యూరో జగన్ ) విశాఖ డైమండ్ పార్క్ వద్ద వున్న శ్రీకన్య ఫార్చ్యూన్ హోటల్ సమావేశ మందిరంలో బిజెపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు పార్టీ కార్యకర్తలతో కలిసి చాయ్ పే చర్చా లో పాల్గొన్నారు. సంక్రాంతి మహా సంబరాలు జరిగిన తరువాత ఆ సంబరాలకు సహకరించిన కార్యకర్తలకు అందరికీ అభినందనలు తెలియజేశారు. అందరూ కలసి చాయ్ తాగుతూ ఆనందంగా గడిపారు. అనంతరం జూలై 6వ తేదీన జీవీఎల్ నరసింహారావు పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సాలువాతో ఘనంగా సత్కరించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గూటూరుశంకరరావు ,సింహాచలం దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితులు బాబీ ,తేజ ,వర్మ ,ఫణీంద్రా తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కుటుంబంలో పండుగలా అప్లికేషన్ స్వీకరణ మహోత్సవం..!

**– ఉత్సాహంగా మొదలైన 7వ రోజు (ఆఖరి రోజు) దరఖాస్తుల స్వీకరణ..**

**– ఆఖరి రోజు కూడా దరఖాస్తుల స్వీకరణకు విశేష స్పందన...!**




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పదవుల కోసం దరఖాస్తు చేసుకునే సదవకాశం ఆదివారంతో గడువు ముగిసింది. కేడర్ నుండి లీడర్ గా ఎదగాలనే ఆసక్తి ఉన్నారు ఈ ఒక్కరోజు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఇచ్చిన పిలుపునకు విశేష స్పందన లభించింది.దేశ రాజకీయాల్లో ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ అనుసరించని సరికొత్త పంధాలో పారదర్శకంగా అప్లికేషన్ పెట్టుకునే అవకాశం, కష్టపడ్డ వారికి, కష్టపడుతున్న వారికి సువర్ణవకాశానికికి ఆస్కారమైంది. ఏలూరు పార్లమెంట్ అబ్జర్వర్ బత్తుల బలరామకృష్ణ స్వయంగా అప్లికేషన్ పరిశీలించి, స్వీకరించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ ప్రక్రియలో భాగంగా 7వ రోజు (ఆఖరి రోజు) దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మరింత ఉత్సాహంగా మొదలైంది..ఏలూరు అబ్జర్వర్ గా నియమితులైన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఉదయం అనుకున్న సమయానికే వేదిక వద్దకు చేరుకుని పార్టీ అగ్రనాయకత్వం నియమించిన కమిటీ సభ్యులతోను, కేంద్ర ఐటి టీం విభాగం వారితో కలిసి ఈ అప్లికేషన్ స్వీకరణ కార్యక్రమం మొదలుపెట్టారు. సమగ్రమైన ఉన్నతస్థాయి ఆలోచన విధానం ద్వారా జనసేన సారధుల నియామకానికి ఈ కమిటీ ద్వారా విజయవంతమైన నిర్వహణ పూర్తిస్థాయిలో కొనసాగించారు.

## 'ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి..'

**మెదటి స్థానంలో కోరుకొండ మండలం..రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. శివ రాముడు**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎంఅతీ--2026) లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ధృవీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని రాజమహేంద్రవరం రెవెన్యూ డివిజనల్ అధికారి, రాజానగరం ఎన్నికల నమోదు అధికారి ఆర్. శివ రాముడు బూత్ స్థాయి అధికారులకు (బీఎల్వోలు) సూచించారు.ఆదివారం కోరుకొండ మండలం, కోరుకొండ గ్రామంలోని స్వర్ణ గ్రామంలో బీఎల్వోలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్. శివ రాముడు మాట్లాడుతూ.. ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటర్ల మ్యాపింగ్, ధృవీకరణ మరియు డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, నిర్ణీత గడువులోపు పనులను పూర్తి చేయాలని, ప్రతి దశలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని బీఎల్వోలకు సూచించారు. అవసరమైతే ప్రజలకు కార్యక్రమంపై పూర్తి అవగాహన కల్పించి వారి సహకారంతో ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. సమావేశంలో బీఎల్వోలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు చేశారు. కార్యక్రమ పురోగతిపై సమగ్రంగా సమీక్షించి, లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీత, ఐ. సి.డి.ఎస్. పి.ఓ. సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి డి వీ నాగరత్నం, బిఎల్ఓలు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి కృష్ణారావు కి పురస్కారం




విజయవాడ, ఖమ్మం , నేటి శుభోదయ :: సవ్యసాచి గ్రూపు ఆఫ్ ఇండియా, శ్రీ శ్రీ కళావేదిక, కృష్ణ వేణి కవితోత్సవం విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశ మందిరంలో ద్విశత కవి సమ్మేళనంలో ఖమ్మం నగరానికి చెందిన కవి రచయిత మిమిక్రీ కళా కారుడు కొత్తపల్లి కృష్ణారావు " అక్షర రత్న" కల్మషాలు లేని లోకం కోసం "అన్న కవితకు పురస్కారం అందుకోవడం జరిగింది.కళా రత్న రంగిశెట్టి రమేష్ , శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కళారత్న కత్తిమండ ప్రతాప్ కుమార్ చేతుల మీదుగా సత్కారం అందుకోవడం జరిగింది.ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 మంది కవులు తమ కవితా గానం వినిపించారు.ఈ సందర్భంగా వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్, గాజుల భారతి, బుక్కా సత్యనారాయణ, కవి కృష్ణా రావు ను అభినందించారు.

## సంక్షేమ రథసారథి జగన్

## గత పాలనే భేష్ అంటూ ప్రజల్లో మార్పు కనిపిస్తోంది

**వైసీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు బాకే హాబిబుల్లా**



అనంతపురం జూలై 5 నేటి శుభోదయ:అధికారం చేతిలో ఉంది కదా అని కూటమి నాయకులు చట్టాన్ని న్యాయాన్ని బేఖాతరు చేస్తూ సాగిస్తున్న అరాచక పాలనపై రాష్ట్ర ప్రజలు పూర్తిగా విసిగి పోయారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది బాకే హాబిబుల్లా విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత నిరంకుశ పాలన కంటే ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సేవలను అందించి విప్లవాత్మక మార్పులు తెచ్చిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి గత పాలనే కోటి రెట్లు మేలని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని వారిలో స్పష్టమైన మార్పు మొదలైందని ఆయన అన్నారు ప్రస్తుతం వైఎస్ జగన్ ఎక్కడ పర్యటించినా ఆయనను చూసేందుకు మద్దతు తెలిపేందుకు జనం తండోపతండాలుగా తరలిరావడమే ఇందుకు నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. కూటమి రెండేళ్ల పాలన పచ్చి అబద్ధాలు పూర్తి వైఫల్యాలతో సాగిందని హాబిబుల్లా మండిపడ్డారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను పక్కన బెట్టేసి, 'రెడ్ బుక్' అంటూ పాలన సాగిస్తూ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వ దినచర్యగా మారిందని హాబిబుల్లా విమర్శించారు ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో రాష్ట్ర ప్రజలు సంక్షేమ రథసారథి వైఎస్ జగన్ గత పాలనా వైభవాన్ని గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు గత జగన్ ప్రభుత్వంలో 2019 లో మహమ్మారి కరోనా విజృంభించిన సమయంలో ముఖ్యమంత్రి హోదాలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల మధ్యకు వెళ్లి వారి ప్రాణాలను కాపాడేందుకు జగన్ అహర్నిశలు కృషి చేశారని హాబిబుల్లా కొనియాడారు ఒకవైపు సంక్షోభాన్ని ఎదుర్కొంటూనే మరోవైపు ఎన్నికల వాగ్దానాలను నిరంతరాయంగా నెరవేర్చిన ఘనత జగన్ గారిదేనన్నారు లక్షలాది మంది నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత వైఎస్ జగన్ గారిది దేశంలోనే ఎక్కడా లేని విధంగా గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి పేద ప్రజల ముంగిటకే అనేక సంక్షేమ ఫలాలు ప్రభుత్వ సేవలను అందించరని హాబిబుల్లా తెలిపారు ఇక రాయలసీమకు శాశ్వత న్యాయం జరగాలనే సంకల్పంతో శ్రీబాగ్ ఒప్పందాన్ని గౌరవించి కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు జగన్ గారు తన పాలనలో గట్టి చర్యలు చేపట్టారు.సీమ కరువు నివారణే ధ్యేయంగా రాయలసీమ ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి పనులు వేగంగా పూర్తి కావడానికి నిధులను కేటాయించిన గొప్ప నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారని బాకే హాబిబుల్లా స్పష్టం చేశారు.గత రెండు సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లోనూ పూర్తిగా విఫలమైన ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పడం ఖాయమని బాకే హాబిబుల్లా హెచ్చరించారు.

## చిన్నమంతూరు గ్రామంలో ఘనంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత**

**పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**



అనంత పురం బ్యూరో జులై 05 నేటి శుభోదయ:శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ డివిజన్, రొద్దం మండలం పరిధిలోని చిన్నమంతూరు గ్రామంలో రీసర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా, రాజముద్రతో కూడిన 550 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన రైతులకు నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.మంత్రి మాట్లాడుతూలి రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. రీసర్వే ప్రక్రియ ద్వారా గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న భూ వివాదాలు తగ్గడంతో పాటు, భూ యాజమాన్యంపై రైతులకు పూర్తి స్పష్టత మరియు హక్కులు లభిస్తాయని తెలిపారు. రైతులందరూ తమ భూములకు సంబంధించిన వివరాలను ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఏవైనా అభ్యంతరాలు లేదా అవసరాలు ఉంటే వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఆమె సూచించారు.జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రీసర్వే కార్యక్రమం ద్వారా భూ రికార్డులను అత్యంత పారదర్శకంగా, ఖచ్చితత్వంతో కూడిన అత్యాధునిక సాంకేతికతతో రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ నూతన రికార్డులు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రైతుల భూ హక్కులకు మరింత భద్రతను కల్పిస్తాయని, భవిష్యత్తులో ఎలాంటి మోసాలకు తావుండదని పేర్కొన్నారు. రీసర్వే పూర్తయిన అనంతరం పక్కా ఆధారాలతో కూడిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం ద్వారా రైతులకు బ్యాంక్ రుణాలు, రిజిస్ట్రేషన్లు మరియు ఇతర ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుతాయని వివరించారు.గ్రామస్థాయిలోనే భూ రికార్డుల సవరణలు, మ్యుటేషన్ల కోసం ఏర్పాటు చేసిన 'రెవెన్యూ క్లినిక్స్' సేవలను, అలాగే ప్రతి నియోజకవర్గంలో ఎంపిక చేసిన గ్రామంలో పెండింగ్ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే 'వన్ మంత్ - వన్ కాన్‌స్టిట్యుయెన్సీ - వన్ విలేజ్' కార్యక్రమాన్ని రైతులు ఉత్తమంగా ఉపయోగించుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, నిర్దేశిత కాలపరిమితిలో నాణ్యమైన పరిష్కారం చూపిస్తామని, ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా అందిస్తున్న ఈ సేవల ద్వారా ప్రజలు తమ భూ హక్కులను భద్రపరుచుకోవాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్,రొద్దం తహసీల్దార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు మరియు లబ్ధిదారులైన రైతులు పాల్గొన్నారు. పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక



ఏలూరు, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నూతన రాష్ట్ర కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య,రాష్ట్ర కార్యదర్శి కె ప్రభాకర రెడ్డి, కోశాధికారి మర్రాపు సూర్యనారాయణ లను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వై కేశవరావు, రాష్ట్ర కేంద్రం, జొన్నా శివశంకరరావు, రాష్ట్ర కేంద్రం, పి. వి. ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా, మూలి వెంగయ్య, నెల్లూరు జిల్లా,పి హేమలత, తిరుపతి జిల్లా, ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, అనంతపురం జిల్లా,గౌరుశెట్టి నాగేశ్వరరావు, కృష్ణాజిల్లా, ఆకుల హరే రామ్, పశ్చిమగోదావరి జిల్లా, వల్లూరు భారతి, గుంటూరు జిల్లా. సహాయ కార్యదర్శులుగా ఏ. హరి, సత్యసాయి జిల్లా, జి.రామక్రిష్ణ, కర్నూలు జిల్లా,టి. రామచంద్రుడు, నంద్యాల జిల్లా,జె. జయంతి బాబు, ప్రకాశం జిల్లా,కంచుమాటి అజయ్ కుమార్, గుంటూరు జిల్లా, కె. శ్రీనివాస్, ఏలూరు జిల్లా,ఎం. అప్పలరాజు, అనకాపల్లి జిల్లా, బుద్ధ రాజు రాంబాబు, విజయనగరం జిల్లా, మరో 46 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.

## ఇంద్రకీలాద్రిపై భక్తులతో పోటెత్తిన శ్రీ జగన్మాత సన్నిధి



విజయవాడ, జూలై 5 (నేటి శుభోదయ):- శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 9గంటల నుంచే భక్తుల రాక విపరీతంగా పెరిగింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు డీఈఓ కిషోర్ కుమార్ పర్యవేక్షణలో ఆలయ ఏఈవోలు చంద్రశేఖర్ ,రమేష్ బాబు క్యూలైన్లు పర్యవేక్షణ చేయగా భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారు. సాధారణ భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులు ఉదయం 10.30 గంటల నుండి అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. అలాగే ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2.15 గంటల వరకు అన్ని రకాల వీఐపీ (ఎక్స్ట్రా) దర్శనాలను రద్దు చేశారు. దీనివల్ల క్యూ లైన్లలోని సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం సులభంగా లభించింది. క్యూ లైన్లలో వేచి ఉన్న భక్తుల వద్దకే నేరుగా సరికొత్త మొబైల్ వాటర్ క్యాన్ల ద్వారా చల్లని తాగునీటిని అందించారు. ఆలయ పరిసరాల్లో ఉచిత ప్రసాదం, అన్నదానం పంపిణీ చేశారు.ధర్మకర్తల మండలి సభ్యులతో కూడా స్వయంగా క్యూ లైన్లలో పర్యటించి భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు. భక్తులతో కలిసి ఉంటూ వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు సిబ్బందితో క్యూ లైన్లను క్రమబద్ధీకరించేందుకు ఆలయ సహాయ కమిషనర్ రంగారావు ఎప్పటికప్పుడు తగు ఆదేశాలు జారీ చేయడంతో పాటు, పాలకమండలి, అధికారుల సమన్వయంతో పాటు ఆలయ ఈవో వీకే శీనా నాయక్ వైర్ లెస్ సెట్ లో అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ భక్తుల రద్దీని నియంత్రించారు.

## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక




విజయవాడ, జూలై 5 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## కోలాహలంగా మొదలై పండుగలా ముగిసిన దరఖాస్తుల స్వీకరణ మహోత్సవం...!!

**- ఏడు రోజులు పాటు కష్టపడ్డ కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే 'బత్తుల' ఆత్మీయ సత్కారం, జ్ఞాపిక అందజేత ..! - 7వ రోజు (ఆఖరి రోజు) కూడా దరఖాస్తుల స్వీకరణకు అనూహ్య స్పందన....! - జనసేన కుటుంబంలో పండుగలా ముగిసిన అప్లికేషన్ స్వీకరణ ఉత్సవం...!**




రాజమహేంద్రవరం, కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షిస్తున్న బలమైన సంస్థాగత నిర్మాణం దిశగా చేపట్టిన జనసేన సారధుల నిర్మాణ సమాచార కమిటీ కార్యక్రమానికి ఏలూరు పార్లమెంట్ పరిధిలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పర్యవేక్షణలో విశేష స్పందన లభించింది..అధినేత పవన్ కళ్యాణ్ సమగ్రమైన ఉన్నతస్థాయి ఆలోచన విధానం ద్వారా జనసేన సారధుల నియామకానికి ఈ కమిటీ ద్వారా చేపట్టిన నిర్వాహణ విజయవంతమైంది.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం..గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పదవుల కోసం దరఖాస్తు చేసుకునే సదవకాశం ఆదివారం చక్కటి టీం వర్క్ తో సందడిగా ముగిసింది. దేశ రాజకీయాల్లో ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ అనుసరించని సరికొత్త పంథాలో పారదర్శకంగా అప్లికేషన్ పెట్టుకునే అవకాశం, కష్టపడ్డ వారు కష్టపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వైనం..ఏలూరు పార్లమెంట్ అబ్జర్వర్ బత్తుల బలరామకృష్ణ ఈ కార్యక్రమంలో స్వయంగా అప్లికేషన్ పరిశీలించి, స్వీకరించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జనసేన నిర్మాణ సారధుల సమాచార సేకరణ ప్రక్రియలో భాగంగా 7 రోజులపాటు జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా ముగిసింది, ఏలూరు అబ్జర్వర్ గా నియమితులైన రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆదివారం (7వ రోజు) ఉదయం నుండి వేదిక వద్ద వారు, అగ్రనాయకత్వం నియమించిన కమిటీ సభ్యులతో కలసి, కేంద్ర ఐటి టీం విభాగం వారితో కలిసి ఈ అప్లికేషన్ స్వీకరణ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగించారు. ఏడు రోజులపాటు వచ్చిన అప్లికేషన్ అన్నీ ఐటీ టీం విభాగం వారు కేంద్ర కార్యాలయానికి చేరే విధంగా ఏర్పాటు చేశారు... అనంతరం ఈ ఏలూరు పార్లమెంట్ సమాచార సేకరణ కమిటీ సభ్యులందరికీ అబ్జర్వర్, ఎమ్మెల్యే బలరామకృష్ణ ఆత్మీయ సత్కారం అందజేసి, ప్రత్యేక గుర్తింపుగా మెమెంటోలు అందజేశారు, చక్కటి క్రమశిక్షణతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## కమ్మ భవన్‌లో వైభవంగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం గురుపూజ మహోత్సవం



అనంతపురం జూలై 05 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక :నగరంలోని కమ్మ భవనంలో రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాంత ప్రచార ప్రముఖ్ భయ్యా వాసు సంఘ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ దేశాల్లో 'సర్వేజనా సుఖినోభవంతు' అనే సనాతన ధర్మాన్ని పాటిస్తున్న ఏకైక దేశం భారతదేశమేనని ఆయన కొనియాడారు. ఇది కేవలం ఈరోజు వచ్చిన నినాదం కాదని, ప్రపంచంలో మానవుడు ఉద్భవించిన నాటి నుండి మానవ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఎంత గౌరవం ఉండాలి, ప్రతి ప్రాణి పట్ల ఎలా నడుచుకోవాలనే విజ్ఞానాన్ని కలిగించేది గురువేనని, ఆ గురువుకు ఇచ్చే గౌరవమే ఈ గురు పూజ మహోత్సవమని ఆయన స్పష్టం చేశారు.ప్రపంచంలో ఎన్నో సాంప్రదాయాలు, సంస్కృతులు ఉన్నాయని, భారతదేశంపై వందల సంవత్సరాలు పరాయి పాలకులు పెత్తనం సాగిస్తూ వారి మత ఆచారాలను బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించినప్పటికీ ఇక్కడి మూలాలను, సంప్రదాయాలను మార్చలేకపోయారని ఆయన గుర్తుచేశారు. ఎన్నో భిన్న సంస్కృతులు కలిగిన భారతదేశంలో హైందవ ధర్మం, మత విశ్వాసాలు నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నాయని తెలిపారు. మానవసేవే మాధవసేవ అని, ప్రతి జీవకోటికి జీవించే హక్కు ఉంటుందని చాటిన గురువుల జ్ఞానాన్ని సంఘం ఆచరిస్తూ, ప్రచారం చేస్తూ గొప్ప విలువలను నేర్పుతోందని పేర్కొన్నారు.నేడు దేశ యువత ప్రపంచవ్యాప్తంగా విశ్వనాయకుడిగా ఎంచుకున్న ప్రధాని నరేంద్ర మోదీ తన విజ్ఞానంతో ప్రపంచ దేశాలను శాంతియుత మార్గంలో నడిపిస్తున్నారని, యుద్ధాలకు దూరంగా ఉంటూ చాణుక్య నీతి ద్వారా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఆకర్షితులవుతున్న యువతకు ఆయన ఒక మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. భారతదేశ పరిపాలన దక్షతకు ప్రపంచ దేశాల అగ్రనాయకులు ఆకర్షితులవుతున్నారంటే, దానికి కారణం సంఘంలో నేర్చుకున్న సత్ప్రవర్తన, క్రమశిక్షణేనని, ఆయనకు అంతటి ఘనతను ఇచ్చింది సంఘమేనని వివరించారు. సర్వమానవాళికి కుటుంబ వ్యవస్థపై గౌరవం, ప్రాంతీయ వ్యవస్థ, జాతీయవాదం వంటి అంశాలపై ప్రజలకు జ్ఞానాన్ని అందిస్తూ, వారిని సంఘటితం చేస్తూ ముందుకు సాగుతున్నది రాష్ట్రీయ స్వయంసేవక సంఘమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులుగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధి పిఎన్ రత్నం, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనగొండ్ల రాజేష్, రాష్ట్ర నాయకులు సందిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం అనంతపురం వ్యవస్థాపకులు రాజగోపాల్, నగర సంచాలక్ లలిత ప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు నగరంలోని వివిధ ఉప శాఖల నిర్వాహకులు అరవింద్ నగర్ నాగేంద్ర యాదవ్, నాయక్ నగర్ బాబయ్య తదితరులతో పాటు వందలాది మంది సంఘ కార్యకర్తలు పాల్గొని ఈ గురుపూజ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## మానవత స్వచ్ఛంద సేవాసంస్థ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో 33 గవర్నమెంట్ స్కూల్ లలోని 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఘనంగా ప్రతిభా పురస్కారాల ప్రధానం



విజయవాడ, జూలై 5 (నేటి శుభోదయ):- విజయవాడ గవర్నర్ పేటలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవాసంస్థ విజయవాడ శాఖ ఆధ్వర్యంలో ప్రతభా పురస్కారాల ప్రధాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ బాలాజీ అనాధ, నిరాశ్రయ, నిరుపేదల సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చుండూరి కృష్ణ మోహన్ దాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ పగిడిపల్లి రాము మాట్లాడుతూ విజయవాడ లోని 33 గవర్నమెంట్ స్కూల్ లలోని 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఒక్కొకరికి 5,000/- చొప్పున నగదుతో పాటు షీల్డ్ ను, సర్టిఫికేట్ లను తమ సంస్థ తరపున అందజేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం మానవత విజయవాడ శాఖ తరపున పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని, ప్రతిభా పురస్కారాల క్రింద సుమారు రెండు లక్షల రూపాయలను విద్యార్థులకు అందజేశామన్నారు. ఎక్కువ మంది విద్యార్థులు గవర్నమెంట్ స్కూల్ లలో చదువుకుని, అధిక సంఖ్యలో ఉత్తీర్ణత శాతం సాధించేందుకు తమ సంస్థ తరపున కృషి చేస్తున్నామని రాము తెలిపారు. అధ్యక్షులు నందిగం రఘునాథం మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ కు సంబంధించిన విషయాలతో పాటు, అత్యధిక శాతం మార్కులు సాధించడానికి కొన్ని సలహాలను, సూచనలను తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి దావులూరి సాంబశివరావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా నిరు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయటంతో పాటు, వైద్య ఖర్చులకు కూడా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు ఫీజుల తో పాటు, బుక్స్ ని, ల్యాప్ టాప్ లను కూడా అందజేస్తున్నామని సాంబశివరావు తెలిపారు. అనంతరం మానవత కుటుంబ సభ్యులను దుశ్శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి రంగు వెంకట దుర్గాప్రసాద్, కోశాధికారి శ్రీమతి ముప్వ శైలజ, కార్యవర్గ సభ్యులు శ్రీమతి నాదెళ్ల సుమతి, శ్రీమతి నెమాని కామేశ్వరి, చుండూరి నాగేశ్వరి, సిహెచ్ రమాదేవి, సుంకర సుభాష్ చంద్రబోస్, అట్లూరి త్రిపుర సుందరరావు, మెడికల్ రాజు, సిహెచ్ విజయకుమార్, ఆర్ కోటేశ్వరరావు, పి.మధుసూదన రావు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, రవీంద్ర, జవ్వాజి శ్రీనివాస రావు (దూరదర్శన్) సత్యం హోటల్ ప్రతినిధులు, మున్సిపల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, 150 మంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, మానవత కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## "ఘనంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరం"



తాడేపల్లిగూడెం జులై 5 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ)::::బోళ్ళ బుల్లి రామయ్య శత జయంతి ఉత్సవాలు జరుగుతున్న ఈ శుభ సమయంలో

తాడేపల్లిగూడెం లో బోళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాగంటి కళ్యాణమండపం నందు ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎన్టీఆర్ ట్రస్ట్, రాజమండ్రి జిఎస్ఎల్ ఆసుపత్రి వైద్య సిబ్బంది సుమారు 75 మంది వారి సేవలను అందించారు. ఈ శిబిరంలో ఈఎన్టి, ఆప్తమాలజీ, కార్డియాలజీ, దంత, జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ, పలమనాలజీ, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ, జనరల్ సర్జరీ, యూరాలజీ, ఆర్థోపెడిక్, రేడియాలజీ, రేడియేషన్ అంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, కన్ను, గైనిక్, పలు విభాగాలకు చెందిన ఉన్నతశ్రేణి మరియు ద్వితీయ శ్రేణి వైద్యులు సేవలందించారు. 20 మంది ప్రథమ శ్రేణికి చెందిన డాక్టర్లు వారి పర్యవేక్షణలో సుమారు 475 మంది ప్రజలు వివిధ భాగాలలో పరీక్షలు చేయించుకున్నారు. పలువురు ఈసీజీ, 2డి ఎకో, ఎక్సరే, దంత, క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కు సంబంధించిన పరీక్షలు ఎక్కువమంది ప్రజలు వినియోగించుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ప్రముఖ చిన్న పిల్లల వైద్యనిపుణురాలు డాక్టర్ శోభారాణి, బోళ్ళ ఫౌండేషన్ నిర్వాహకులు బోళ్ళ రమేష్ బోళ్ళ శ్రీనివాస్ లు రిబ్బన్ కట్ చేసి మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభోత్సవం చేశారు. పరీక్షలకు వచ్చిన ప్రజలందరికీ భోజన వసతి, అవసరమైన వారికి మందులు, అందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ శ్రీనివాస్, డాక్టర్ శోభారాణి, బోళ్ళ శ్రీనివాస్, శ్రీరామలక్ష్మి, మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి ఇంతటి ఆదరణ లభించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సేవ చేయాలనే దృక్పథంతో ముందుకు సాగాలని దాని ఫలితంగా ఆరోగ్యం అన్ని విధాల ఐశ్వర్యం లా పెరుగుతుందని ఫౌండేషన్ వాళ్లు గతంలో రెండు పర్యాయాలు ఇదే రీతిగా మెడికల్ క్యాంపులు, పి4 లో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలియజేశారు. రానున్న కాలంలో అవసరమైన వారికి విద్య, వైద్యం అందించడానికి బోళ్ళ ఫౌండేషన్ సిద్ధంగా ఉంటుందని బోళ్ళ శ్రీనివాస్ తెలియజేశారు. అనంతరం వైద్యులను బోళ్ళ ఫౌండేషన్ సభ్యులు సత్కరించారు.

## 44 వ డివిజన్ లో విద్యుత్ సమస్యకు పరిష్కారం



: పాలెపు విజయ వెంకటరమణ ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 44 వ డివిజన్ లో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది అని డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల స్థానిక 44 వ డివిజన్ లో ఎంతో ప్రమాదకరంగా ఉన్నా ఐరన్ విద్యుత్ స్తంభాలు సమస్యను స్వయంగా తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగేందర్ దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించి సుమారు రూ 3,00,000 ల (మూడు లక్షల రూపాయలు) మున్సిపల్ నిధుల నుంచి విద్యుత్ శాఖకు చెల్లించడం జరిగింది. ఆ ఐరన్ విద్యుత్ స్తంభాలను తొలగించి, సిమెంట్ విద్యుత్ స్తంభాలను అమర్చడం జరిగింది. ఈ సందర్భంగా 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ డివిజన్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తున్న 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన డివిజన్ ప్రజలు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, డాక్టర్ తుమ్మల యుగేందర్ కి,ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య కి, విద్యుత్ శాఖ డిఈ, ఏఈ లైన్ మెన్ కి కృతజ్ఞతలు తెలియజేసిన 44 వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ.

## సివిల్ సప్లై డైరెక్టర్లుగా ముగ్గురికి నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూలై 5 (నేటి శుభోదయ):-బి ఆర్ టి ఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు 59వ డివిజన్ సెక్రటరీ బుదాల సురేష్ బాబు, కేశవరపు సాంబశివరావు, నల్లమట్టి కామేశ్వరరావులకు సివిల్ సప్లై డైరెక్టర్లుగా నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ పార్టీ కోసం నిస్వార్థంగా శ్రమించి ప్రజల మధ్య నిరంతరం పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, తగిన స్థానం కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,పార్టీలో పని చేస్తూ ప్రజలకు సమాజానికి సేవలందిస్తున్న ఈ ముగ్గురికి ఈ పదవులు ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేశారు.నియామక పత్రాలు అందుకున్న బుదాల సురేష్ బాబు, కేశవరపు సాంబశివరావు, నల్లమట్టి కామేశ్వరరావు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యంగా కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, కష్టపడిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తున్న బోండా ఉమా కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణమోహన్, మరకా శ్రీనివాస్, బంగారు నాయుడు, లబ్బా వైకుంఠం, పైడి శ్రీను, పిరియ సోమేశ్వరరావు, ఎరుబోతు రామారావు, ఆకుల సుర ప్రకాష్, సుర్వేపల్లి అమర్నాథ్, పల్లంపాటి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం 63వ డివిజన్ సుందరయ్య నగర్‌లో కాలువలు, కల్వర్టను పరిశీలించిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూలై 5 (నేటి శుభోదయ):- 63వ డివిజన్ సుందరయ్య నగర్‌లో ఆదివారం ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కాలువలు, కల్వర్ట పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అత్యవసరంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 10 రోజుల వ్యవధిలోనే పనులను పూర్తి చేసి అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని ఉమా హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.సెంట్రల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ సంకల్పమని, కాలువలు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతాయని చెప్పారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని బొండా ఉమా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, ప్రధాన కార్యదర్శి కోలా శ్రీను, లబ్బా దుర్గా, దుర్గాసి రాము, ఆంజనేయులు, వాని మెహర్ తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్'ను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

### 'సర్' కార్యక్రమంలో ప్రజలు బీఎల్‌వోలకు సహకరించాలి ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, జూలై 5 (నేటి శుభోదయ):- దేశంలోనే తొలి సారిగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్'ను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఇప్పటికే చాలా మంది ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వారి సమస్యలను పరిష్కరించుకుంటున్నారన్నారు. ఆదివారం ఉదయం తూర్పులోని 12వ డివిజన్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం తీరును ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ 'సర్' కార్యక్రమంపై ప్రజల్లో కొంతమేర నిర్లిప్తత ఉందని, ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలో పేరు చూసుకోవచ్చుననే భావనలో ఉన్నారన్నారు. ఆ ఆలోచన సరికాదని చెప్పారు. ఓటు అనేది మన హక్కని, జాబితాలో మన పేరు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత మనదేనని తెలిపారు. ఇప్పటి వోటర్ల లిస్టును, 2002 వోటర్ల లిస్టును సరిచూసుకొని, బీఎల్‌వోలకు వివరాలు అందచేస్తేనే ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలో పేరు ఉంటుందనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజలకు చెప్పి అప్రమత్తం చేయాలని సూచించారు. వోటర్లందరూ 'సర్' కార్యక్రమంలో పాల్గొని వారి వివరాలు అందచేసేలా చూడాలని కోరారు. బి.ఎల్.ఒ.ను కలుసుకుంటే వారు సహకరిస్తారని గద్దె చెప్పారు. ఈ డివిజన్‌లో చాలా వరకు రహదారులను నిర్మాణం చేశామని, కొద్దిపాటి సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చెప్పారు. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడమే కాకుండా పాములు ఇంటి పరిసరాల్లోకి వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారని, ఈ సమస్యను కార్పొరేషన్ అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి ఆ స్థల యజమానులకు నోటీసులు ఇవ్వడం లేదా కార్పొరేషన్ ఆధ్వర్యంలోనే ఆ స్థలాలను శుభ్రం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని, అత్యంత అధునాతన యంత్రాలను తెప్పించి క్లీనింగ్ చేయించినా సమస్య పరిష్కారం కావడం లేదని చెప్పారు. వాట్సాప్ గవర్నెర్స్ ద్వారా డ్రైనేజీ ఇబ్బందులు ఉన్న ప్రాంతాలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వారు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తారని గద్దె చెప్పారు. నగర ప్రజలు ఈ వాట్సాప్ గవర్నెన్స్'ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ప్రవేశపెట్టిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని, దీనిద్వారా చక్కగా పని చేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నామని గద్దె చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో షహానాష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పార్టీ నాయకులు అబ్దుల్ కరీమ్, మేదరమెట్ల నారాయణ, పఠాన్ హయత్ ఖాన్, బోలం సత్యనారాయణ, నడకుడితి సూర్యనారాయణ, కోటి సాంబశివరావు, బుర్ర బాలు, యనమద్ది శ్రీనివాసరావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## 40 మంది పేద విద్యార్థులకు 2 లక్షల స్కాలర్‌షిప్‌లు అందజేసిన ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, జూలై 5 (నేటి శుభోదయ):- 60వ డివిజన్ వాంబే కాలనీలో ఆదివారం గొర్రి ప్రసాద్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, గోర్తి చక్రవర్తి సహకారంతో 40 మంది పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి 5,000 చొప్పున మొత్తం 2 లక్షల స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రా-4 కార్యక్రమం ద్వారా ఉన్నవారు లేనివారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఆ పిలుపుతో ప్రేరణ పొంది అనేక మంది దాతలు పేద కుటుంబాలను దత్తత తీసుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గోర్తి ప్రసాద్ ఎడ్యుకేషన్ ట్రస్ట్, గోర్తి చక్రవర్తి సేవా కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు, షూస్, బెల్ట్‌లు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నట్లు ఉమా తెలిపారు. విద్య ద్వారానే కుటుంబాల తలరాతలు మారతాయి. చదువుకునే వయసులో పూర్తి ఏకాగ్రతతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులందరూ మీకు అండగా ఉంటారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి అని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచిస్తూ, వారందరికీ హృదయపూర్వక ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్తి చక్రవర్తి, క్లస్టర్ ఇంచార్జ్ కంచి ధన శేఖర్, డివిజన్ ఇంచార్జ్ వీ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక..కమిషనర్ యేసుబాబు"



తాడేపల్లిగూడెం జులై 5 (అవినాశ్ మారంపూడి నేటి- శుభోదయం)::: తాడేపల్లిగూడెం పురపాలక కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తాడేపల్లిగూడెం పురపాలక సంఘం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ సిస్టం) కార్యక్రమం ద్వారా టిఎంసి విభాగాధిపతులతో కలిసి ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ యమ్.యేసుబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను నేరుగా గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేసుకోవచ్చని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల వేదికలో సత్వర పరిష్కారం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్దులు సద్వినియోగపరుచుకోవాలనిఆయన కోరారు.

## మధురపూడిలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ బాపనమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో జనసేన పార్టీ నాసేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ బాపనమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి జనసేన పార్టీ నాసేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, కూటమి నాయకులు శ్రీమతి వెంకటలక్ష్మి కి ఘన స్వాగతం పలికారు. వెంకటలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి తమ మొక్కులు చెల్లించి, పూజలు జరిపారు. ఆలయం వద్ద వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆకుల శ్రీనివాసరావు (బుజ్జి), కోనే రామకృష్ణ, గణేషుల పోసియ్య, కొండపల్లి వెంకట రమణ, నందే ప్రసాద్, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# 'కల్లూరులోనే పుట్టి పెరిగా ఈ మట్టి రుణం తీర్చుకుంటా'

- పాలేరు ఎమ్మెల్యేనైనా సత్తుపల్లి నా సొంత ఇల్లే
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- రూ.15 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన- ఎమ్మెల్యే రాగమయి దయానంద్ తో కలిసి విస్తృత పర్యటన



ఖమ్మం, కల్లూరు, నేటి శుభోదయ :::"నేను కల్లూరు మండలంలోనే పుట్టి పెరిగిన వ్యక్తిని. ఈ మట్టితో, ఇక్కడి ప్రజలతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. ప్రస్తుతం పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం ఎప్పటికీ నా సొంత ఇల్లే" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. కల్లూరు మండలంలో సుమారు రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు కీలక మౌలిక వసతుల పనులకు స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌తో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ తనను ఆదరించిన సొంత గడ్డ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. కల్లూరు కొత్త మున్సిపాలిటీగా మారిన నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు కేటాయించి సుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే ఆగిపోమని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

### సంక్షేమం, అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి రెండు కళ్లు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నరేళ్ల కాలంలోనే సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీలనే కాకుండా, చెప్పని ఎన్నో ప్రజా ఉపయోగకర కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని, మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇల్లు అందిస్తామన్నారు. గత పదేళ్లుగా నిలిచిపోయిన కొత్త రేషన్ కార్డుల జారీని పునరుద్ధరించామని, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీతో పాటు ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు గుర్తుచేశారు.

### - ఖాతాల్లో రైతు భరోసా, మహిళలకు లక్ష్మీకటాక్షం

రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేశామని, తాజాగా 'రైతు భరోసా' కింద తొలి విడతగా అర్హులైన రైతుల ఖాతాల్లో రూ.6 వేల చొప్పున జమ చేయడం ప్రారంభమైందని మంత్రి వెల్లడించారు. రైతుల మొబైల్ ఫోన్లకు 'టిగ్..టిగ్' అంటూ మెసేజ్‌లు రావడం మొదలైందని, రాబోయే రెండు మూడు రోజుల్లో అర్హులైన ప్రతి రైతుకూ నిధులు అందుతాయన్నారు. సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాకు రూ.500 ప్రోత్సాహకం ఇస్తూ పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

### - రూ.15 కోట్లతో మౌలిక వసతుల కల్పన

మండల పరిధిలో రూ.15 కోట్ల వ్యయంతో పలు ప్రతిష్ఠాత్మక పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద ఖమ్మం - అశ్వారావుపేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులను రూ.8.60 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. అలాగే లోకవరం - పెనుబల్లి రహదారిపై రూ.6.30 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ బ్రిడ్జి పనులకు, చిన్నకోరుకొండ - కిష్టారం మరియు వైరా - నెమలి రహదారుల మధ్య రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టే లింక్ రోడ్డు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు నగరాభివృద్ధిలో భాగంగా కల్లూరు ప్రధాన రహదారిలో రూ.93 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న స్టామ్ వాటర్ డ్రెన్ (వరద నీటి కాలువ) పనులను కూడా అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో బీఎల్వోలకు పూర్తి శిక్షణ అవసరం




పులిచెర్ల, జూలై 5 (నేటి శుభోదయం): చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు) తగిన అవగాహనతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. 2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని కుటుంబ సభ్యుల వివరాలను ధృవీకరిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే కొంతమంది బీఎల్వోలకు పూర్తి స్థాయిలో శిక్షణ, స్పష్టమైన మార్గదర్శకాలు అందకపోవడంతో ఓటర్ల వివరాల నమోదులో లోపాలు చోటుచేసుకునే అవకాశముందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బీఎల్వోలకు సమగ్ర శిక్షణతో పాటు అవసరమైన సూచనలు అందించాలని, క్షేత్రస్థాయిలో మరోసారి సమీక్ష నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసి ఒక్క ఓటరూ జాబితా నుంచి మిస్ కాకుండా చూడాలని వారు కోరారు.

## ప్రతి ఒక్కరు రక్తదానం చేయండి ఆపదలో ఉన్న వారిని ఆదుకోండి

### -రక్తదాత శాయన కృష్ణార్జునరావు



గుడివాడ, జులై 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ప్రతి ఒక్కరు ధైర్యంగా ముందుకు వచ్చి రక్తధానం చేయాలని రక్తదాత శాయన కృష్ణార్జున రావు కోరారు. సర్కిల్ ఆఫ్ సపోర్ట్ ఏర్పాటు చేసిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తాను 42సార్లు రక్తదానం చేసానని అన్నారు. రక్తం దానం చేయడం వలన తమకేదో జరుగుతుందనే అపోహలో చాలా మంది రక్తదానం చేయడానికి భయపడుతున్నారని అన్నారు. ఎన్ని సార్లు రక్తదాన చేస్తే అంత ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రక్తదాతలుగా మారాలని కోరారు. 30ఏళ్ళ క్రితం తన తండ్రి అనారోగ్యానికి గురైతే రక్తం కావాల్సి వస్తే తాను నాసోదరుడు ఇవ్వడానికి బయపడ్డామని కానీ నా సోదరుడు గాంధీ రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఆపదలో ఉన్నవారికి రక్తం ఇచ్చి ఆదుకోవాలనే ఆలోచన రావడంతో తాను ఇప్పటి వరకు 42మందికి రక్తం ఇవ్వడం జరిగిందన్నారు. భయపడకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. సర్కిల్ ఆఫ్ సపోర్ట్ సంస్థ విద్యలో ప్రతిభ కనపరచిన చిన్నారులను ప్రోత్సహించేందుకు నగదు అందచేయడం అభినందించదగ్గ విషయమన్నారు. సర్కిల్ ఆఫ్ సపోర్ట్ అధ్యక్షుడు దూబ శివరాజేష్ మాట్లాడుతూ తాము సంస్థని ఏర్పాటు చేసి ఏడాది అయిందని పలు సేవాకార్యక్రమాలు నిర్వహిచామని, విద్యలో అత్యధిక మార్కులు వచ్చిన చిన్నారులను, వివిధ రంగాలలోని పెద్దలకు చిరు సత్కారాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమానికి కాపర్ది బిరుదాంకితులు ఎం. సత్యనారాయణబాబు సభని నడిపించగా పలువురు ప్రముఖులు, పెద్దలు పాల్గొన్నారు.

## జూద స్థావరంపై పోలీసుల దాడి.. ముగ్గురు అరెస్ట్



కాకినాడ జిల్లా,జగ్గంపేట, జూలై 5 నేటి శుభోదయ: జగ్గంపేట శివారులో రహస్యంగా పేకాట నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. జగ్గంపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. తిరుపతిరావు ఆదేశాల మేరకు ఎస్సై రఘునాథరావు సిబ్బందితో కలిసి జూద స్థావరంపై దాడి చేపట్టారు. ఈ దాడుల్లో ముగ్గురు పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.16,100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, సోమవారం ఉదయం కోర్టులో హాజరుపరుస్తామని వెల్లడించారు. జగ్గంపేట మండల పరిధిలో ఎక్కడైనా రహస్యంగా కోడిపందాలు, పేకాట లేదా ఇతర జూద కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసిన వెంటనే జగ్గంపేట సీఐ -- 9440796529, జగ్గంపేట ఎస్సై - - 9440796569 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్సై రఘునాథరావు స్పష్టం చేశారు.

## రోటరీ క్లబ్ నూతన అధ్యక్షునిగా గుళ్ళపల్లి కిరణ్ బాబు




గుడివాడ, జులై 5 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గుడివాడ రోటరీ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం 2026, 2027 సంవత్సరానికి గుడివాడ రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక రాజేంద్రనగర్ జివి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాలులో జరిగింది. అధ్యక్షుడు గుళ్లపల్లి కిరణ్ బాబు, కార్యదర్శి గండు నరేష్ లను కొంతమంది సభ్యులతో క్లబ్ కౌన్సిలర్ జి.బాబు శ్రీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అసిస్టెంట్ గవర్నర్గా టివిఎన్ రాజశేఖర్ ఎన్నికైనారు. పట్టణ ప్రముఖులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చేకూరి జగన్మోహన్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ విద్య, వైద్యం, సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొనాలని క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆయన కోరారు. క్లబ్ పూర్వ అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి రమణమూర్తి, పూర్వాధ్యక్షులు యలమంచిలి నాగేశ్వరరావు, అడుసుమిల్లి సుబ్రహ్మణ్యేశ్వర రావు, యలమంచిలి రెడ్డయ్య చౌదరి, సిహెచ్ సూర్యచంద్రం, బలుసు శంకర్రావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, రుద్రరాజు శ్రీనివాసరాజు, సనిచెట్టి వెంకట చిన్న సుబ్బారావు పలువురు పట్టణ ప్రముఖులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ రెండు కోట్లతో నిర్మిస్తున్న పనుల్లో క్వాలిటీ కంట్రోల్ తప్పిదమే

- ఇష్టానుసారంగా, నత్తనడక గా కాలువ అభివృద్ధి పనులు
- ఖమ్మం బైపాస్ రోడ్డు వరద కాల్వ పనులో అక్రమాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో పాలక వర్గం పూర్తి కాలం పూర్తి అయిన తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలనలో అనేక అభివృద్ధి పనులకు సంబంధించి అనేక పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరంలో గల మైన్ బైపాస్ రోడ్డు వరద కాల్వ పనులో అడుగు అడుగున నాణ్యత లోపించి అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి అధికారులది. ఖమ్మం బైపాస్ రోడ్డు వరద కాల్వ పనులను సుమారు రెండు కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న ఆ పనుల్లో నాణ్యత లోపిస్తుంది అనే అనుమానం కలగమానదు. నిర్మాణం జరుగుతున్న పనులను ఇటీవల క్షేత్ర స్థాయిలో పరిశీలన చేస్తే వరద కాల్వలో ప్రవహించే నీళ్లలో కాల్వ కొట్టుకు పోవడం వల్ల ఆ పనుల్లో నాణ్యత లోపిస్తుంది అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ పనులకు సంబంధించి ఇష్టారాజ్యంగా, నత్తనడకన సాగుతున్నాయి అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పనులకు సంబంధించి ఆదివారం సిపిఎం నేతలు సైతం క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఈ పనులపై తక్షణమే ఇంజనీరింగ్ విభాగం నుంచి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి అని నేతలు తెలిపారు. ఈ పనులను చేపడుతున్న గుత్తేదారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు అని, కేవలం ఆయన వద్ద పని చేస్తున్న సిబ్బంది మాత్రమే పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ గుత్తేదారుడు ఖమ్మం బైపాస్ రోడ్డు తో పాటు, ఆర్ టిఏ కార్యాలయం సమీపంలో చేపడుతున్న పనులకు సంబంధించి కూడా పలు ఆరోపణలు చోటు చేసుకున్నాయి. గతంలో పలు చోట్ల చేసిన పనుల్లో కూడా నాణ్యత కలిగిన పనులు చేపట్టినట్లు దాఖలా లేదు అనే అపవాదు సైతం ఆయన మీద లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని నగర వాసులు కోరుతున్నారు. మరోవైపు గుత్తేదారుని బ్లాక్ లిస్టులో పెట్టి పనుల్లో నాణ్యత లోపం కారణంగా అతనిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.



## శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**విజయవాడ, జూలై 5 (నేటి శుభోదయ):- చిత్తూరు జిల్లాకు చెందిన**



ఇందుకూరి నరేష్ కుమార్ రెడ్డి కుటుంబం శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయ అభివృద్ధికి 1,,00,000- విరాళాన్ని అధికారులు,అర్చకుల సమక్షంలో ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా దాతకు అమ్మవారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, అమ్మవారి చిత్రపటాన్ని, శేష వస్త్రాన్ని, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## త్వరలో నియోనాటల్, మల్టీ స్ట్రెచర్ అంబులెన్స్‌లు




న్యూ ఢిల్లీ: దేశంలో అత్యవసర వైద్య సేవలను మెరుగుపరిచేందుకు, రోగుల భద్రతను పెంపొందించేందుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అంబులెన్స్ ప్రమాణాలలో కీలక సవరణలను ప్రతిపాదించింది. ఈ మేరకు ఆటోమోటివ్ ఇండస్ట్రీ స్టాండర్డ్ (ఏఐఎస్)–125 నిబంధనలలో మార్పుల కోసం డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ప్రతిపాదనల ప్రకారం అనారోగ్యంతో ఉన్న లేదా నెలలు నిండకుండా పుట్టిన శిశువుల సురక్షిత రవాణా కోసం ప్రత్యేకంగా 'నియోనాటల్ రోడ్ అంబులెన్స్'లను ప్రవేశపెట్టనున్నారు. అలాగే, ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో ఒకేసారి ఎక్కువ మంది రోగులను తరలించేందుకు వీలుగా 'మల్టీ–స్ట్రెచర్ రోడ్ అంబులెన్స్'లను అందుబాటులోకి తేనున్నారు. రోడ్డు ప్రమాదాల్లో వాహనాల్లో చిక్కుకుపోయిన బాధితులను వెలికితీసేందుకు వీలుగా క్లాస్ బి, క్లాస్ సి, క్లాస్ డి కేటగిరీ అంబులెన్స్‌లలో రెస్క్యూ పరికరాలను తప్పనిసరి చేయనున్నారు. మరో ప్రధాన మార్పుగా ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లలో వైద్య పరికరాల నిర్వహణ కోసం ప్రత్యేక పవర్ సోర్స్‌లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీనివల్ల ప్రయాణంలో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగదు. ప్రజల సలహాలు, సూచనల అనంతరం ఈ సవరణలు తుది నోటిఫికేషన్ ద్వారా అమలులోకి రానున్నాయి.

## రాముడి సొమ్ముతో గర్ల్‌ఫ్రెండ్‌కు కానుకలు?



అయోధ్య: అయోధ్య రామాలయ కానుకల చోరీ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన అవినాష్ శుక్లా రూ. 15 లక్షలకు పైగా జరిపిన ఆర్థిక లావాదేవీలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ సొమ్ము ఆలయ విరాళాల దొంగతనంతో ముడిపడి ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు తన స్నేహితురాలికి రూ. 2 లక్షల నగదుతో పాటు ఒక ఖరీదైన మొబైల్ ఫోన్‌ను బహుమతిగా ఇచ్చినట్లు విచారణలో తేలింది. ఈ డబ్బు మూలాలను పోలీసులు అన్వేషిస్తున్నారు. నిందితుని సోదరుడు అభిషేక్ తెలిపిన వివరాల ప్రకారం.. అవినాష్ డ్యూటీ ముగిసిన తర్వాత పలుమార్లు యోగా కేంద్రానికి నగదు తీసుకెళ్లడం గమనించినట్లు పేర్కొన్నారు. దీనిపై ప్రశ్నించగా నిందితుడు దాటవేసే సమాధానం ఇచ్చాడని వెల్లడించారు. ఈ ఘటనల నేపథ్యంలో రామాలయ ట్రస్ట్ విరాళాల లెక్కింపు గదిలో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఇకపై టేబుళ్లు, కుర్చీలకు బదులుగా నేలపై పరుపులు, ప్లైవుడ్ ఏర్పాటు చేసి నగదు లెక్కిస్తున్నారు. లెక్కింపు సమయంలో సిబ్బంది ఒకరితో ఒకరు మాట్లాడుకోకూడదని, క్యాంటీన్, బాత్రూమ్‌లకు తరచూ వెళ్లేవారిపై నిఘా ఉంచాలని ఆదేశించారు. నిఘా విభాగం సిబ్బంది కూడా విధి నిర్వహణలో సీట్లను వదిలి వెళ్లకూడదని స్పష్టం చేస్తూ, గది మొత్తాన్ని సీసీటీవీల పర్యవేక్షణలోకి తెచ్చారు.

## పార్కింగ్ భవనంపై నుంచి దూకి మహిళ ఆత్మహత్య



నోయిడా: ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలోని సెక్టార్ 18లో శనివారం రాత్రి ఒక మహిళ బహుళ అంతస్తుల కార్ పార్కింగ్ భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలిని సీతూ తల్వార్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆమె కుటుంబ సభ్యులను సంప్రదించగా, ఆమె గత కొంతకాలంగా తీవ్ర మానసిక కుంగుబాటుతో బాధపడుతున్నట్లు వారు తెలిపారు. గతంలో కూడా ఆమె రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించిందని బంధువులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నారు. ఘటనా స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఢిల్లీ–ఎన్‌సీఆర్ పరిధిలో అత్యంత ప్రజాదరణ పొందిన షాపింగ్, వాణిజ్య కేంద్రమైన సెక్టార్ 18లో ఈ ఉదంతం చోటుచేసుకోవడంతో స్థానికుల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు కనిపించలేదని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. నోయిడా పరిధిలో ఇలాంటి ఘటనలు కలవరపెడుతున్నాయి. గతంలో సెక్టార్ 100లోని ఒక నివాస సముదాయంలో పారుల్ అగర్వాల్ (46) అనే మహిళ, అలాగే జనవరి 2026లో సెక్టార్ 104లో అనిల్ గార్గ్ అనే వ్యక్తి కూడా తీవ్ర మానసిక ఒత్తిడి, వ్యక్తిగత కారణాల వల్ల ఆత్మహత్య చేసుకున్నారు.

## వ్యూహకర్తగా రిటైర్మెంట్?.. జనాల మధ్యలో పీకే



పట్నా: ఎన్నికల వ్యూహకర్తగా పేరుగాంచిన ప్రశాంత్ కిశోర్ (పీకే) ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగడానికి సిద్ధమవుతున్నారు. బీహార్‌లోని ప్రతిష్టాత్మక బాంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జూలై 30న జరగనున్న ఉపఎన్నికలో జన్ సూరజ్ పార్టీ తరపున ఆయన పోటీ చేయడం దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. శనివారం జరిగిన పార్టీ కోర్ కమిటీ సమావేశంలో దీనిపై కీలక చర్చ జరిగింది. గతంలో నరేంద్ర మోదీ, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి అగ్రనేతలను అధికార పీఠంపై కూర్చోబెట్టిన ప్రశాంత్‌కిశోర్.. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో స్వయంగా పోటీ చేయకుండా వ్యూహాత్మక తప్పిదం చేశారనే విమర్శలు ఉన్నాయి. ఆ ఎన్నికల్లో జన్ సూరజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఈ నేపథ్యంలో, బీజేపీకి బలమైన కోటగా భావించే బాంకీపూర్ స్థానాన్ని ఎంచుకోవడం ద్వారా పీకే తన రాజకీయ విశ్వసనీయతను నిరూపించుకోవాలని భావిస్తున్నారు. ఈ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహించిన నితిన్ నవీన్ రాజ్యసభకు వెళ్లడంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. ఉపాధి, విద్య, వలసలు వంటి స్థానిక సమస్యలపై పీకే ఇక్కడ ప్రచారం చేయనున్నారు. ఇక్కడ గెలిస్తే బీహార్ రాజకీయాల్లో ఆయన కీలక ప్రత్యామ్నాయంగా ఎదుగుతారని, ఒకవేళ ఓడిపోయినా బీజేపీ గడ్డపై పోరాడారనే గుర్తింపు లభిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# నడకకు నజరానా!

### పలు దేశాల్లో సరికొత్త ట్రెండ్
### నడిచినా, వ్యాయామం చేసినా బహుమతులు..ప్రోత్సాహకాలు
### వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు వినూత్న పద్ధతులు
### రోజూ 20–30 నిమిషాలు నడిస్తే దీర్ఘకాలిక జబ్బులకు 40శాతం వరకు చెక్!



రోజుకు కేవలం 20 నిమిషాల నడక లేదా శారీరక వ్యాయామం. ఇది మీ ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, మీ జేబును కూడా నింపుతుంది! వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ఈ కొత్త ట్రెండ్ నడుస్తోంది. ప్రజలను శారీరక వ్యాయామం వైపు మళ్లించేందుకు, తద్వారా వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు పలు దేశాల్లో ప్రభుత్వాలు వినూత్న పథకాలను ప్రవేశపెడుతున్నాయి. నిర్ణీత సమయం పాటు నడిచే లేదా వ్యాయామం చేసే పౌరులకు నగదు బహుమతులు, షాపింగ్ వోచర్లు తదితర ప్రోత్సాహకాలను నేరుగా అందిస్తున్నాయి. ఈ జాబితాలో సింగపూర్, దుబాయ్ (యూఏఈ), కెనడాలతో పాటు కొత్తగా యునైటెడ్ కింగ్‌డమ్ చేరింది.

### ఏటా 2,700 కోట్ల డాలర్ల భారం

ఆధునిక జీవనశైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా గుండెజబ్బులు, మధుమేహం, ఊబకాయం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయి. దీనివల్ల ప్రభుత్వ వైద్య బడ్జెట్లపై పెనుభారం పడుతోంది. శారీరక వ్యాయామం కొరవడినందున ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్య సంరక్షణ వ్యవస్థలకు ప్రతి ఏటా సుమారు 2,700 కోట్ల డాలర్ల నష్టం జరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. పౌరులు రోజుకు 30 నిమిషాలు నడక తదితర శారీరక వ్యాయామాలు చేస్తే, ఈ దీర్ఘకాలిక వ్యాధులను 40 శాతం వరకు అరికట్టవచ్చని స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఇప్పుడు వ్యాయామానికి ప్రోత్సాహకాలు ఇవ్వడంపై పలు దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి.

### నెలలో 42 కి.మీ. నడక

ఆరోగ్యం కోసం అనుదినం నడిచే దేశ పౌరులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని యునైటెడ్ కింగ్‌డమ్ ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. వచ్చే జనవరిలో ప్రారంభం కానున్న 'మూవ్‌మెంట్ 26.2'అనే నడక సవాలు కార్యక్రమానికి ఒలింపిక్స్ పతక విజేత సర్ బ్రెండన్ ఫోస్టర్ నాయకత్వం వహిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు రోజుకు కనీసం 20 నిమిషాలు (1.4 కి.మీ.) నడిస్తే, నెలలో 42 కిలోమీటర్లు (పూర్తి మారథాన్ దూరం) నడవగలుగుతారు. తమ నడక వివరాలను ఆన్‌లైన్‌లో లేదా ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌ల ద్వారా నమోదు చేసుకోవాలి. నడక సవాలును పూర్తిచేసిన వారికి డిస్కౌంట్ వోచర్లు, ఇతర బహుమతులు లభిస్తాయి. 'ఇది నిజంగా ఒక సరళమైన, సాధించదగిన, అర్థవంతమైన ప్రయోజనాలందించే సవాలు..'అని బ్రిటన్ ఆపద్ధర్మ ప్రధాని కీర్ స్టార్మర్ అభివర్ణించారు. మన దేశంలో కేంద్ర ప్రభుత్వం 'ఫిట్ ఇండియా'ప్రచారోద్యమాన్ని నడుపుతున్నప్పటికీ.. పౌరులకు నేరుగా ప్రభుత్వ పరంగా ఎలాంటి ఆర్థిక బహుమతులు అందటం లేదు. అయితే దేశంలోని కొన్ని ప్రైవేట్ ఆరోగ్య బీమా కంపెనీలు, కొన్ని ఫిట్‌నెస్ యాప్‌లు రోజువారీ నడక లక్ష్యాలను చేరుకుంటే ప్రీమియం తగ్గింపులు, రివార్డ్ పాయింట్లను ఇస్తున్నాయి.

### ఏ దేశంలో ఎంత నడక, ఎలాంటి ప్రోత్సాహకాలు?

' సింగపూర్ నేషనల్ స్టెప్స్ చాలెంజ్ (హెల్దీ 365 యాప్): రోజుకు 5,000--10,000 అడుగులు లేదా 20 నిమిషాల శ్రమ/ సూపర్ మార్కెట్ వోచర్లు, ఉచిత రవాణా (సబ్‌వే/బస్) పాస్‌లు

' యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ఎన్‌హెచ్‌ఎస్ బెటర్ హెల్త్ (పైలట్ ప్రాజెక్ట్): రోజుకు 20--30 నిమిషాల చురుకైన నడక/ షాపింగ్ డిస్కౌంట్లు, ఉచిత సినిమా టికెట్లు, జిమ్ వోచర్లు

' దుబాయ్ (యూఏఈ) దుబాయ్ ఫిట్‌నెస్ చాలెంజ్ (30?ర30): ప్రతిరోజూ 30 నిమిషాల చొప్పున నెల వ్యాయామం/ ప్రత్యేక డిస్కౌంట్ కూపన్లు, లక్కీ డ్రా ద్వారా బహుమతులు

' కెనడా పార్టిసిప్ యాక్షన్ (ప్రభుత్వ నిధులు): నిర్దేశిత వారపు / నెలవారీ ఫిట్‌నెస్ లక్ష్యాలు సాధించాలి/స్పోర్ట్స్ గియర్, బ్రాండెడ్ వస్తువులు గెలుచుకునే అవకాశం

# ప్రపంచ శక్తిగా 'యువ భారత్'

### టేలర్ కోవెన్, ప్రఖర్ గుప్తా





ప్రపంచ దేశాల్లో పెరిగిన ఇండియా ప్రాధాన్యం, చైనా ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లు, ప్రపంచవ్యాప్త జననాల రేటు క్షీణత వంటి కీలక అంశాలను ప్రముఖ ఆర్థికవేత్త టేలర్ కోవెన్ ఈ పాడ్‌కాస్ట్‌లో చర్చించారు. సాంకేతిక రంగంలో ఏఐ అభివృద్ధి వేగానికీ-- మానవ వ్యవస్థల నెమ్మదితనానికీ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని విశ్లేషించారు:

### సవాళ్లున్నా అవకాశాలు ఎన్నో!

ఇండియా ప్రాథమికంగా లాభదాయకమైన స్థితిలో ఉంది. చైనా కోల్పోతున్న యువ జనాభా బలాన్ని ఇండియా కలిగి ఉంది. ఎంతో నైపుణ్యం ఉండి, ఇంగ్లి ష్‌లో మాట్లాడగలిగే సాంకేతిక రంగానికి చెందిన భారతీ యులు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఉన్నారు. చైనాకు వ్యతిరేకంగా ఒక దృఢమైన శక్తిగా ఇండియా విజయం సాధించాలని అమెరికా, దాని మిత్రదేశాలు గట్టిగా కోరు కుంటున్నాయి. అయితే, మౌలిక సదుపాయాల కొరత, ప్రభుత్వ నిబంధనల వల్ల జరుగుతున్న జాప్యం, వందల కోట్ల మంది ప్రజలకు నాణ్యమైన ఉపాధిని కల్పించడం వంటి పెద్ద అంతర్గత సవాళ్లను భారతదేశం ఇంకా ఎదుర్కొంటూనే ఉంది.

### వృద్ధాప్య సంక్షోభంలో 'డ్రాగన్'

నేను చైనా వైపు చూసినప్పుడు, ఒకప్పుడు అద్భుతమైన వృద్ధిని సాధించి, ప్రస్తుతం అలవిమాలిన నిర్మాణాత్మక సమస్యలను ఎదుర్కొంటున్న దేశం నాకు కనిపిస్తుంది. వారి భారీ రియల్ ఎస్టేట్ మార్కెట్ సంక్షోభం, వేగంగా వృద్ధాప్యానికి చేరుకుంటున్న జనాభా, తీవ్రమైన రాజ కీయ కేంద్రీకరణల వల్ల వారు ఇకపై ఎవరూ ఆపలేనంత వేగంగా అభివృద్ధి పథంలో ముందుకు సాగే పరిస్థితి లేదు. చైనా ప్రపంచ వ్యవస్థను శాసిస్తుందని అనేవారు ఉంటే ఉండొచ్చు. వాస్తవానికి చైనా తన ఆర్థిక ఒత్తిళ్లు, తగ్గిపోతున్న కార్మిక శక్తిని నెట్టుకురావటం అనే సమస్యలతో సతమతమవుతోంది. వారు ఒక బలమైన శక్తి అనడంలో సందేహం లేదు, కానీ వారిని ఎవరూ ఎదిరించలేనంత మహా బలవంతులుగా భావించాల్సిన అవసరమైతే లేదు.

### పిల్లలు వద్దనుకుంటున్నారు!

విశ్వవ్యాప్తంగా జననాల రేటులో ఒక భారీ క్షీణతను మనం ఇప్పుడు చూస్తున్నాం. ఇది కేవలం ఆర్థికపరమైన సమస్య మాత్రమే కాదు ఒక సాంస్కృతిక సమస్య కూడా. సమాజాలు మరింత సంపన్నంగా మారి, వ్యక్తు లకు మరింతగా వ్యక్తిగత స్వేచ్ఛ లభిస్తున్న కొద్దీ, పిల్ల లను కనడం వల్ల కోల్పోయే ఇతర అవకాశాలకు ప్రాధాన్యమివ్వటం అనేది విపరీతంగా పెరిగిపోతోంది. ఇది 'ఎంపికల వల్ల వచ్చిన సంక్షోభం'. ఇది రాబోయే శతాబ్దంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చేయ బోతోంది.

### ఏఐ వేగాన్ని అందుకోలేకున్నాం!

ప్రజలు లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్.ఎల్.ఎం.)కు ఉన్న అద్భుతమైన తెలివితేటలను చూసి, మన జీవితా ల్లోని ప్రతిదీ రాత్రికి రాత్రే మారిపోతుందని అనుకుంటారు. కానీ వారు మర్చిపోతున్న విషయం ఏంటంటే, ఏఐ ఇంకా మన ప్రస్తుత ప్రపంచంలోని భౌతిక, ప్రభుత్వ నిబంధనల పరిమితుల్లోనే పనిచేయాల్సి ఉంటుంది. ఒక వ్యాపార సంస్థ కొత్త ఏఐ పని విధా నాన్ని అమలు చేయాలనుకుంటే, వారు ఇప్పటికీ ప్రభుత్వ నిబంధనల అనుమతులు, పాత సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు, సిబ్బంది అలసత్వం వంటి వాటిని దాటుకుని రావాల్సి ఉంటుంది.

### 'మనసున మనసై'తేనే విలువ

ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న ఎవరికైనా మేధోశక్తి ఉచితంగా, సులభంగా లభించే ఈ రోజుల్లో, సాధారణ ఐక్యూకి పూర్వపు గుర్తింపు, విలువ తగ్గిపోతాయి. సాంకేతిక రంగాలలో సగటు మానవుడి కంటే ఒక యంత్రం మెరుగ్గా ఆలోచించగలిగినప్పుడు, ఇక సమాజంలో అరుదైనదిగా ఏది మిగులుతుంది? నా దృష్టిలో దానికి సమాధానం ఆకర్షణీయమైన వ్యక్తిత్వం, నమ్మశక్యత, విభిన్న విషయాలను సమన్వయం చేసే నైపుణ్యం, లోతైన మానవ సంబంధాలే. కంప్యూటర్ కోడింగ్ ద్వారా సృష్టించలేనివి లేదా స్క్రీన్ ద్వారా అనుకరించ లేనివి మాత్రమే భవిష్యత్తులో అత్యంత విలువైనవిగా మారుతాయి.

# జపాన్‌తో 'మిత్రలాభం'



శిఖరాగ్ర సమావేశాలకు దౌత్యంలో ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. రెండు దేశాల మధ్య ఆ స్థాయి సమావేశం జరిగిందంటే ఆ దేశాల అధినేతలు నేరుగా మాట్లాడుకుని, సంక్లిష్ట సమస్యల పరిష్కార సాధనకు కృషి చేస్తున్నారనీ, ఈ క్రమంలో ఎంతో జాప్యం చోటు చేసుకునే అధికారస్వామ్య ప్రమేయాన్ని అధిగమించదల్చుకున్నారనీ అర్థం. జపాన్ ప్రధాని సనే తకాయిచి మన దేశంలో మూడు రోజులు పర్యటించి శుక్రవారం వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోదీతో శిఖరాగ్ర సమావేశం జరిపారు. ఈ పర్యటనలో కృత్రిమ మేధ(ఏఐ), ఇంధనం, రక్షణరంగం, ఖనిజాల వెలికితీత తదితర రంగాల్లో 17 ఒప్పందాలు కుదిరాయి. ఇందులో రక్షణ సాంకేతికతల్లో అత్యంతాధునికమైన 'యూనికార్న్' ప్రాజెక్టు ఒప్పందం అన్నివిధాలా ప్రత్యేకమైనది. యుద్ధ నౌకలపై వేర్వేరు అవసరాల కోసం వినియోగించే ఉపగ్రహ కమ్యూనికేషన్, రాడార్, నావిగేషన్, రేడియో కమ్యూని కేషన్ వంటి పనుల కోసం విడివిడిగా యాంటెన్నాలుంటాయి. యుద్ధసమయాల్లో ఇవి చిక్కులు తెస్తాయి. శత్రువుల రాడార్లకు సులభంగా దొరికిపోతాయి. యూనికార్న్ సాంకేతికతలో ఈ యాంటెన్నాలన్నీ ఒకే ఒకదాన్లో ఒదిగిపోతాయి. శత్రు నౌకలకు చిక్కకుండా, వాటి ఆనుపానుల్ని తెలుసుకోవటంలో దీని పని తీరు అద్భుతం. వచ్చిపడే క్షిపణుల్ని చాలా ముందే పసిగట్టడం, ఎదురుదాడికి అవకాశం ఇవ్వటం దీని ప్రత్యేకత. ఈ యూనికార్న్ మాస్ట్‌లను భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్) ద్వారా దేశీయంగా తయారు చేసేందుకు జపాన్ సంసిద్ధత తెలిపింది. రెండో ప్రపంచ యుద్ధానంతరం రక్షణ ఎగుమతుల జోలికి పోవద్దని జపాన్ తీసుకున్న నిర్ణయాన్ని ఇటీవలే తకాయిచీ సడలించారు. అమెరికా విధిస్తున్న అడ్డగోలు సుంకాలు, పశ్చిమాసియాలో ఏర్పడిన అనిశ్చితిరెండు దేశాలనూ సమంగా పీడిస్తున్నాయి. ఈ దశలో పరస్పర సహకారం మరింతగా పెరిగితే ఈ పరిస్థితిని అధిగమించవచ్చునన్న అభిప్రాయం రెండు దేశాలకూ ఉంది. జపాన్‌తో మన సంబంధాలు విలక్షణమైనవి. రెండు దేశాల సంబంధాలను అభివర్ణించ టానికి దౌత్యంలో కొన్ని విశేషణాలుంటాయి. సహజమైన, ప్రత్యేకమైన, విశ్వసనీయ మైన, అనివార్యమైన... వంటివి అందులో కొన్ని. జపాన్‌తో మన సంబంధాల స్థాయిని తెలియజేయటానికి చాలామంది దౌత్యనిపుణులు వీటిని ఉపయోగిస్తారు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నం. ఎంత మెరుగైన సంబంధాలున్నా అవి 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్న చందాన ఉన్నాయి. ఇరుదేశాలమధ్యా సుహృద్భావం ఉంది. వేరే దేశాలతో ఏర్పర్చుకునే సంబంధాలకుండే రాజకీయ పరిమితులు కూడా ఇక్కడ లేవు. చైనాతో ఇరు దేశాలకూ ఉండే సమస్యలవల్ల వాటి మధ్య సాన్నిహిత్యానికి అవకాశాలెక్కువ. కానీ ఆసంబంధాలు తగినంతగా ఎదగలేదు. ఇరు దేశాలమధ్యా వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పడి చాన్నాళ్లవుతున్నా వ్యాపార సంబంధాలు అంతంతమాత్రం. ద్వైపాక్షిక వాణిజ్యం 2,748 కోట్ల డాలర్లున్నా అందులో మన ఎగుమతుల విలువ కేవలం 600 కోట్ల డాలర్లు. మిగిలిందంతా జపాన్ నుంచి మనకొచ్చే దిగుమతుల వాటాయే. మన దేశానికి 1991 వరకూ జపాన్ అధికారిక అభివృద్ధి సాయం(ఓడీఏ) కింద ఆర్థిక సాయం అందించేది. ఢిల్లీ మెట్రో, ఈశాన్య రాష్ట్రాల సరుకు రవాణా కారిడార్ వంటి మౌలిక సదుపాయాల్లో జపాన్ ముద్ర ఉంది. కానీ పెట్టుబడులు పెట్టడంలో,

వాణిజ్య విస్తరణ అంతంతమాత్రం. మన దేశంలో జపాన్ పెట్టుబడులు 4,000 కోట్ల డాలర్లు. కానీ తరచు లడాయివుండే చైనాలో దాని పెట్టుబడులు 13,000 కోట్ల డాలర్ల పైమాటే. చిన్న దేశం వియత్నాంలో కూడా జపాన్ 8,000 కోట్ల డాలర్ల మదుపు పెట్టింది. మన దేశంలో పనిచేస్తున్న జపాన్ సంస్థలు 1,400 మించవు. ఇందుకుభిన్నంగా థాయ్‌లాండ్‌లో జపాన్ సంస్థల సంఖ్య 6,000. మన మొత్తం వ్యాపార కార్యకలాపాల్లో జపాన్ కంపెనీల వాటా ఒక శాతం. అందులో కూడా ఆటోమొబైల్ వాటాయే అధికం. మన జనరిక్ మందులపై జపాన్‌లో అనేక రకాల ఆంక్షలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మన ఫార్మా రంగం ఎన్నో విజయాలు సాధిస్తున్నా అక్కడ సమస్యలు తప్పడం లేదు. ఇలాంటి అవరోధాలు అధిగమించగలిగితే ఇరు దేశాల సంబంధాలూ మరింత మెరుగైన స్థాయికి చేర తాయి. తకాయిచీ పర్యటన ఆ దిశగా మంచి ముందడుగని చెప్పుకోవచ్చు.

# ప్రేమికుల దినోత్సవం స్పెషల్.. ప్రేమ యాత్రలకు ఇవే బెస్ట్ డెస్టినేషన్స్..!



ప్రేమికుల దినోత్సవం అంటేనే ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని వేడుక చేసుకోవడం. ఈ ఏడాది వాలెంటైన్స్ డే శనివారం రావడంతో.. సెలవుల గురించి ఆలోచించకుండా ఒక చిన్నపాటి విహారయాత్రను ప్లాన్ చేసుకోవచ్చు. కొందరు ముందే రిజర్వేషన్లు చేసుకుని సిద్ధంగా ఉంటే.. మరికొందరు ఆఫీసు పనుల ఒత్తిడిలోపడి ప్లానింగ్ను ఆఖరి నిమిషం వరకూ వాయిదా వేస్తుంటారు. మీరుకూడా ఆ లాస్ట్ మినిట్ లిస్ట్లో ఉన్నారా? అయినా కంగారేం లేదు! సాధారణంగా వాలెంటైన్స్ డే సందర్భంగా పాపులర్ టూరిస్ట్ ప్రాంతాలన్నీ రద్దీగా ఉంటాయి. కాబట్టి తర్వాతి వీకెండ్ వరకైనా ప్లాన్ చేయండి. రొటీను భిన్నంగా



కాస్త ప్రశాంత తను, కొత్తదనాన్ని ఇచ్చే ఈ ప్రదేశాల్లో బిలేటెడ్ ప్రేమికుల దినోత్సవం జరుపుకోండి.

### కలర్‌ఫుల్ కేరళ :

ప్రకృతి ఒడిలో సేదతీరాలని అను కునే జంటలకు వాయనాడ్ ఒక స్వర్గధామం. దట్ట మైన అడవులు, ఎత్తయిన కొండలు, రకరకాల వన్య ప్రాణులతో ఈ ప్రాంతం పర్యాటకులను మంత్రము గ్ధులను చేస్తుంది. ముఖ్యంగా ఇక్కడి నియోలిథిక్ కాలం నాటి పురాతన గుహలు, అందమైన రిసార్టులు మీ వీకెండ్ను మరింత కలర్ ఫుల్గా మారుస్తాయి. ప్రకృతి ప్రేమికులకు వాయనాడ్ ఫస్ట్ ఛాయిస్ అవుతుంది.



### సుగంధాల గుబాళింపు:

మీకు కొండలు, పచ్చని ప్రకృతి అంటే ఇష్టమా? అయితే కూర్గ్ ను మించిన మరో ఆప్షన్ లేదు. పశ్చిమ కనుమల్లోని ఈ అందం మైన ప్రాంతంలో ఎటుచూసినా కాఫీ తోటలు, సుగంధ ద్రవ్యాల గుబాళింపులు మీకు స్వాగతం పలుకుతాయి. ఇక్కడి హోమ్ స్టేలు, లగ్జరీ రిసార్టులు మీ ట్రిప్పు మరింత రొమాంటిక్గా మారుస్తాయి. స్థానిక వంటకాలను రుచి చూస్తూ జలపాతాలు హోరులో మీ భాగస్వామితో గడిపే సమయం మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది.

### కొత్త లోకం:



మీకు వైట్ వాలెంటైన్స్ డే జరుపుకోవా లని ఉందా? చుట్టూ మంచు కురుస్తుంటే, ఆ మంచులో మీ ప్రియమైన వారితో గడపాలని అను కుంటున్నారా? అయితే వెంటనే అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్కు టికెట్స్ బుక్ చేసుకోండి. మంచుతో కూడిన పర్వత శిఖరాలు, నిశ్శబ్దంగా ఉండే లోయలు ప్రేమికులకు ఒక అద్భుతమైన అనుభూ తిని ఇస్తాయి. ఇక్కడి పురాతన బౌద్ధ మఠాలు చూస్తుంటే వేరే ప్రపంచంలో ఉన్నామనే భావన కలుగుతుంది.

# పర్యావరణానికి ఎంతో మేలు చేసే ప్లానెటరీ హెల్త్ డైట్.. అసలేంటిది.. దీన్ని ఎలా పాటించాలి..?



ఈట్-లాన్సెట్ డైట్ లేదా ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమి సహజ వనరులను రక్షించేందుకు రూపొందించిన శాస్త్రీయ ఆహార విధానం. 2019లో 16 దేశాలకు చెందిన 37 మంది నిపుణులు కలిసి ఈ డైట్‌ను రూపొందించారు. 2050 నాటికి 10 బిలియన్ జనాభాకు ఆహారం అందించడంలో పర్యావరణానికి నష్టం కలగకుండా ఉండటం దీని ప్రధాన లక్ష్యం. ఈ డైట్ కఠినమైన నియమాలపై ఆధారపడినది కాదు. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మార్చుకునే విధంగా ఉంటుంది. ఇందులో కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పప్పులు, గింజలు ప్రధాన భాగంగా ఉంటాయి. అలాగే పాలు, గుడ్లు, మాంసం వంటి వాటిని చాలా పరిమితంగా మాత్రమే తీసుకోవాలని ఈ డైట్ సూచిస్తుంది. సాధారణంగా పురుషులకు రోజుకు సుమారు 2,500 కేలరీలు, మహిళలకు 2,000 కేలరీలు సూచిస్తారు. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ప్రపంచవ్యాప్తంగా అనుసరించదగిన రిఫరెన్స్ డైట్‌గా పరిగణించబడుతుంది. ఇది భిన్న ప్రాంతాలు, సంస్కృతులకు అనుగుణంగా మార్పులు చేసుకునే అవకాశం ఇస్తుంది. ముఖ్యంగా మొక్కల ఆధారిత ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని, జంతు ఆధారిత ఆహారాన్ని తగ్గించాలని సూచిస్తుంది.డైట్ ప్లాన్

### ఏయే ఆహారం ఎంత తీసుకోవాలి..

ఈ డైట్‌లో ఆహారం ఎంత మోతాదులో తీసుకోవాలో కూడా సూచించబడుతుంది. రోజుకు కనీసం 300 గ్రాముల కూరగాయలు, 200 గ్రాముల పండ్లు తీసుకోవాలి. సంపూర్ణ ధాన్యాలు సుమారు 232 గ్రాములు తీసుకోవడం ద్వారా శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది. అలాగే పప్పులు 75 గ్రాములు, గింజలు 50 గ్రాములు, ఆరోగ్యకరమైన నూనెలు 40 గ్రాములు తీసుకోవాలి. పాలు, గుడ్లు, చేపలు, చికెన్ వంటి ప్రోటీన్ ఆహారాలను మాత్రం పరిమితంగా తీసుకోవాలి. రోజుకు 250 గ్రాముల పాలు, గుడ్లు ఒకరోజు విడిచి ఒకటి, చేపలు లేదా చికెన్ 29 గ్రాములు మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎర్ర మాంసం (రెడ్ మీట్) కేవలం 14 గ్రాములకే పరిమితం చేయాలి. అదనపు చక్కెర 31 గ్రాములకు మించకూడదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ భూమి, నీటి వనరులను భారీగా వినియోగిస్తూ, గ్రీన్ హౌస్ వాయువులను అధికంగా విడుదల చేస్తున్నారు. ఈ డైట్‌ను అనుసరించడం ద్వారా పర్యావరణంపై పడే ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఎర్ర మాంసం వినియోగం 80-90% వరకు తగ్గించాల్సిన అవసరం ఉంది.

### అనేక లాభాలు..

ప్లానెటరీ హెల్త్ డైట్ అనుసరించడం వల్ల ఆరోగ్యపరమైన అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో వాపు, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. వ్యాధుల బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. హార్వర్డ్ పరిశోధన ప్రకారం, ఈ డైట్‌ను క్రమంగా పాటించడం వల్ల ముందస్తు మరణ ప్రమాదం సుమారు 30% వరకు తగ్గుతుంది. గుండె వ్యాధులు, క్యాన్సర్, స్ట్రోక్, డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 11 మిలియన్ మరణాలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ డైట్ గుండె, మెదడు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలోనూ సహాయపడుతుంది. మొక్కల ఆధారిత ఆహారాలు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. అలాగే మెదడు పనితీరును కాపాడి మతిమరుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఈ డైట్ ఉపయోగకరంగా ఉంటుంది. ఫైటోకెమికల్స్, విటమిన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి రక్షణ లభిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్స్, రెడ్ మీట్ తగ్గించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.రెస్టారెంట్ సమీక్షలు

### పర్యావరణ పరిరక్షణ కూడా..

పర్యావరణ పరిరక్షణలో కూడా ఈ డైట్ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను 29% వరకు తగ్గించడమే కాకుండా, ఎరువుల వినియోగాన్ని 21% వరకు తగ్గిస్తుంది. వ్యవసాయ భూమి అవసరాన్ని కూడా 51% వరకు తగ్గించే సామర్థ్యం ఉంది. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యానికి, పర్యావరణానికి సమతుల్యమైన పరిష్కారం. సరైన ఆహార ఎంపికల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమిని కూడా రక్షించవచ్చు. అయితే ఈ డైట్‌ను అనుసరించే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# వేసవిలో శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి..

ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్‌ను శరీరమంతా చేరవేయడానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి. ఇనుము లోపం వల్ల అనీమియా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య భారతీయ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల అలసట, బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలోని పలు ముఖ్యమైన ప్రక్రియలకు కూడా ఇనుము అవసరం. ఇనుము స్థాయిని పెంచుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఆహారాల్లో హీమ్ ఐరన్ (జంతు ఆహారాల్లో), నాన్-హీమ్ ఐరన్ (మొక్కల ఆహారాల్లో) అనే రెండు రకాల ఐరన్ లభిస్తాయి. ఈ రెండింటినీ సమతుల్యంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇనుము అందుతుంది. వేసవిలో ఐరన్ ను అందించే అనేక భారతీయ ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి.

### దానిమ్మ పండ్లు, బీట్ రూట్..

వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు. ఇది నాన్-హీమ్ ఐరన్ కలిగి ఉండటంతో శరీరానికి ఉపయోగపడుతుంది. దీనిని సలాడ్లు, పప్పు లేదా స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. బీట్‌రూట్ రక్త ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని సలాడ్ లేదా రైతా రూపంలో తీసుకోవచ్చు. పప్పులు, శనగలు వంటి ఆహారాలు కూడా మంచి ఐరన్ వనరులు. ఇవి శాకాహారులకు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తాయి, రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. పుచ్చకాయలో ఇనుము తక్కువగా ఉన్నప్పటికీ, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది దాహాన్ని తీర్చడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం సహజంగా ఇనుము అందించే ఆహారం. చక్కెరకు బదులుగా కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి కొంత ఇనుము లభిస్తుంది. అయితే దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి.



### మునగ ఆకులు, విటమిన్ సి..

మునగలో ప్లాంట్-బేస్డ్ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి కూడా ఉండటంతో ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైన ఆహారమని చెప్పవచ్చు. ఇవే కాకుండా గింజలు, విత్తనాలు, పూర్తి ధాన్యాలు, చేపలు, డ్రై ఫ్రూట్స్ కూడా ఐరన్ మంచి వనరులుగా పరిగణించబడతాయి. ఈ ఆహారాలను తీసుకోవడంతోపాటు ఐరన్ శోషణను మెరుగుపరచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీమ్, నాన్-హీమ్ ఐరన్ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిది. అలాగే విటమిన్ సి ఉన్న ఆహారాలను ఐరన్ ఉన్న భోజనంతో తీసుకుంటే శరీరం ఐరన్‌ను సులభంగా గ్రహిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీ, కాల్షియం వంటి పదార్థాలను ఐరన్ ఉన్న భోజనంతో కలిసి తీసుకోవడం నివారించాలి, ఎందుకంటే ఇవి ఐరన్ శోషణను తగ్గిస్తాయి. వేసవిలో ఈవిధంగా సరైన ఆహారం, మంచి అలవాట్ల ద్వారా శరీరంలో ఇనుము స్థాయిని సులభంగా పెంచుకోవచ్చు. ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# పేరెంటింగ్

# ఏఐతో... ఆటలొద్దు!




పిల్లలు ఏడుస్తారు, నవ్వుతారు, బుంగమూతి పెట్టి అలుగుతారు... వారికంటూ స్నేహితులు ఉంటారు. వారితో తమదైన భాషలో మాట్లాడుతుంటారు. ఇప్పుడు ఆ పిల్లల ప్రపంచంలోకి ఏఐ టాయ్స్ వచ్చాయి. ఫ్రెండ్‌తో మాట్లాడినట్లే పిల్లలు వాటితో మాట్లాడుతున్నారు. నవ్వుతున్నారు. తమకు ఏమనిపిస్తుందో చెబుతున్నారు...

వినడానికి ఇది బాగానే ఉంది కానీ... ఏ.ఐ. బొమ్మల ప్రభావం పిల్లలపై మంచిది కాదని చెబుతున్నారు పరిశోధకులు. సహజమైన బాల్యాన్ని, భావోద్వేగాలను 'ఏఐ బొమ్మలు' హరించకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు... ఫ్రెండ్‌లాగా సంభాషించడం నుంచి భావోద్వేగాలు గ్రహించడం వరకు ఏఐ బొమ్మలు పిల్లలకు చేరువ అవుతున్నాయి. ఏఐ--ఆధారిత బొమ్మలు వినగలవు. అర్థం చేసుకోగలవు. ఏదైనా అడిగితే సమాధానాలు ఇవ్వగలవు. దీంతో అవి అపురూపంగా అనిపిస్తాయి. అయితే పిల్లలపై ఏఐ బొమ్మల ప్రభావం ఏ రకంగా ఉంటుంది అనే దానిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ప్రతికూలతల గురించి చెప్పుకోవాలంటే.... పిల్లల భావోద్వేగాలకు సంబంధించి ఏఐ బొమ్మలు అతిగా స్పందిస్తుంటాయి. మితిమీరిన సానుభూతి చూపుతుంటాయి. ఒక నిమిషం విచారంగా, మరు నిమిషం సంతోషంగా ఉండగలిగే పిల్లలకు ఇది అవసరం లేదు అంటున్నారు నిపుణులు.

### సహజత్వం లేకుండా....

'పిల్లలకు ఏఐ బొమ్మలు తోడుగా ఉండే మాట వాస్తవమే అయినా, వివిధ సందర్భాలలో స్పందించడానికి సంబంధించి వాటి ఉద్దేశాలను అర్థం చేసుకోవడం కష్టం' అంటున్నారు నిపుణులు. 'ఏఐ ఆధారిత బొమ్మల కొత్త ట్రెండ్ ఆందోళన కలిగిస్తోంది' అంటుంది లండన్‌లోని డిజైన్ కంపెనీ 'మోరమా' వ్యవస్థాపకురాలు, యూకే డిజైన్ కౌన్సిల్ సభ్యురాలు జో బర్నార్డ్. మానవ సంబంధాలకు భిన్నంగా ఏఐ బొమ్మ ఫ్రెండ్స్ ఎప్పుడూ సహనంగా, స్నేహంగా ఉండేలా డిజైన్ చేశారు. 'ఏఐ బొమ్మలలో సహజ స్పందన లేక?వడం వల్ల, వాస్తవ ప్రపంచాన్ని పిల్లలు అర్థం చేసుకోలేరు. మీరు ఒక చాట్‌బాట్‌తో ఎంత దారుణంగా ప్రవర్తించినా, అది మిమ్మల్ని అభిమానిస్తుంది. కాని వాస్తవ ప్రపంచంలో అలా ఉండదు కదా!' అంటుంది జో బర్నార్డ్.

### ఇలా అయితే... చాలా కష్టం

సహజత్వం లోపించిన సంభాషణల వల్ల పిల్లలకు భావోద్వేగపరమైన నష్టాలతో?టు, మేధోవికాసం (కాగ్నిటివ్ ఎఫర్ట్)పై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. నిరంతరం పిల్లలతో సంభాషించేలా ఏఐ టాయ్స్‌ను రూ?ందించారు. దీనివల్ల పిల్లలలో ఆధారపడే తత్త్వం పెరిగే ప్రమాదం ఉంది. దాని బారి నుండి వారిని బయటికి తీసుకురావడం చాలా కష్టం అవుతుంది.

### వికటిస్తుందా?

ఒక వస్తువును ఎలా డిజైన్ చేస్తారనే దానిపైనే మనం దానితో ఎలా వ్యవహరిస్తామనేది ఆధారపడి ఉంటుంది. ఈ తరానికి సంబంధించి ఏఐ బొమ్మల కంపెనీలు 'ఆకర్షణీయతకే పెద్ద పీట వేశాయి. అయితే ఆ ఆకర్షణీయ విధానం పిల్లల అవసరాలకు విరుద్ధంగా ఉంటుంది. ఏఐ బొమ్మల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, కంపెనీలు మరిన్ని ఫీచర్లు, సామర్థ్యాలను జోడించడానికి ?టీ పడుతున్నప్పటికీ, అది వికటించే ప్రమాదం ఉందని చెబుతున్నారు నిపుణులు.

### గాబో గందరగోళం!

మూడేళ్ల పిల్లల కోసం ఎన్నో ఏఐ బొమ్మలు మార్కెట్‌లో ఉన్నాయి. అయితే ప్రీ--స్కూల్ పిల్లలపై ఏఐ సాంకేతిక ప్రభావం గురించి చాలా తక్కువ పరిశోధన జరిగింది. తాజా విషయానికి వస్తే...అయిదేళ్ల లోపు పిల్లలపై ఏఐ బొమ్మల ప్రభావం ఎంత ఉంటుంది అనే దానిపై తొలిసారిగా ఒక అధ్యయనం నిర్వహించింది కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ బృందం. ఈ నేపథ్యంలో పిల్లల కోసం రూ?ందించిన ఏఐ--ఆధారిత బొమ్మలకు సంబంధించి కఠినమైన నియంత్రణ అవసరం అని చెబుతున్నారు పరిశోధకులు. తమ అధ్యయనంలో భాగంగా మూడు నుండి అయిదు సంవత్సరాల వయస్సు గల కొద్దిమంది పిల్లలు 'గాబో' అనే ఏఐ బొమ్మతో ఎలా వ్యవహరిస్తారో పరిశీలించారు. 'గాబో' అనేది వాయిస్--యాక్టివేటెడ్ ఏఐ చాట్‌బాట్. ప్రీ--స్కూలు పిల్లలు దానితో మాట్లాడేలా, ఆటలు ఆడే విధంగా రూ?ందించారు. తమ అధ్యయనంలో భాగంగా 'గాబో' భాష, సంభాషణలకు సంబంధించిన నైపుణ్యాలను పరీక్షించారు. పిల్లలు 'గాబో'తో మాట్లాడడానికి తరచుగా ఇబ్బందిపడడాన్ని గమనించారు. పిల్లలు, పెద్దవారి గొంతుల మధ్య తేడాని 'గాబో' గుర్తించలేక?యింది. ఒక పిల్లవాడు బొమ్మతో 'నువ్వంటే నాకు ఇష్టం' అని చెప్పినప్పుడు అది అర్థం లేని సమాధానం ఇచ్చింది. పిల్లవాడి మాటకు 'థ్యాంక్యూ' లేదా 'నాకు కూడా నువ్వంటే ఇష్టం'లాంటి మాటలేవో వాడాలి. అలా కాకుండా...'మీరు ఎలా ముందుకు వెళ్లాలనుకుంటున్నారో నాకు తెలియజేయండి' అని స్పందించింది ఆ ఏఐ బొమ్మ. మూడేళ్ల చిన్నారి 'నాకు బాధగా ఉంది' అనే భావం వ్యక్తీకరించే మాట మాట్లాడినప్పుడు... 'నేను సంతోషంగా ఉండే చిన్న రోబోట్‌ని. ఈ సరదాను కొనసాగిద్దాం. మనం తర్వాత దేని గురించి మాట్లాడుకుందాం?' అని ఆ చిన్నారిని అడిగింది బొమ్మ.

### ఈ సమయంలో కరెక్ట్ కాదు

'పిల్లలు సామాజిక విషయాలను తెలుసుకునే అభివృద్ధి దశలో జనరేటివ్ ఏఐ అవుట్‌పుట్ గందరగోళంగా ఉంటోంది' అంటున్నారు పరిశోధకులు. 'గాబో' వంటి బొమ్మలు పిల్లల మాటలు, భావాలను తప్పుగా అర్థం చేసుకోవచ్చు' అంటున్నారు అధ్యయన సహ రచయిత డాక్టర్ ఎమిలీ. సంవత్సర కాలం ?టు ఏఐ బొమ్మల పనితీరును, పిల్లలపై వాటి ప్రభావాన్ని అధ్యయనం చేసిన తరువాత...'అయిదేళ్ల లోపు పిల్లల కోసం విక్రయించే ఏఐ బొమ్మలు సైకలాజికల్ సేఫ్టీని అందిస్తున్నాయని నిర్ధారించడానికి నియంత్రణ సంస్థలు వెంటనే చర్యలు తీసుకోవాలి' అని కోరుతున్నారు పరిశోధకులు. 'ఏఐ బొమ్మలను తల్లిదండ్రులు పర్యవేక్షించడానికి వీలుగా, అందరికీ కనిపించే ప్రదేశాలలో ఉంచాలి. గోప్యతా విధానాలను (ప్రైవసీ ?లసీ) జాగ్రత్తగా చదవాలి' అని స్టడీ రి?ోర్ట్ తల్లిదండ్రులకు సూచించింది.

### నిజ ప్రపంచం వర్సెస్ సాంకేతిక ప్రపంచం

పిల్లల ఆలోచన విధానంపై ఏఐ ప్రభావం ఆందోళన కలిగిస్తుంది. ఏఐ సాధనాలపై అతిగా ఆధారపడడం వల్ల మేధోపరమైన కృషి తగ్గుతుంది అంటున్నారు విశ్లేషకులు. 'ఏఐ బొమ్మలపై అతిగా ఆధారపడితే పిల్లల మెదడులోని భాగాలు అభివృద్ధి చెందడం ఆగి?ోతాయి' అని హెచ్చరిస్తున్నారు. నిజ ప్రపంచం సంక్లిష్టమైనది, అనూహ్యమైనది. మనుషులు తమ జీవితానుభవాల ద్వారా ఎలా మసలుకోవాలో నేర్చుకుంటారు. దీనికి విరుద్ధంగా ఏఐ పరిమితమైన సమాచారంతో పనిచేస్తుంది. 'ఒక పిల్లవాడి చుట్టూ ఉన్న అన్ని రకాల భావోద్వేగాలను ఏఐ బొమ్మలు అందుకోలేవు. దాని ప్రతిస్పందనలు అసంపూర్ణంగా, అనుచితంగా ఉంటాయి. ఇది తప్పుడు మార్గదర్శకత్వానికి దారి తీయడమే కాకుండా సృజనాత్మకంగా ఆలోచించడాన్ని తగ్గించవచ్చు, స్వతంత్రంగా సమస్య పరిష్కారానికి ఆలోచించే అవకాశాలను తగ్గించవచ్చు' అంటుంది జో బర్నార్డ్.

# రవి అస్తమించినా సౌర కాంతులు!



సాధారణంగా సూర్యుడు అస్తమిస్తే సోలార్ ప్లాంట్ల పని ముగిసిపోతుంది. కానీ చైనాలోని గోబీ ఎడారిలో ఉన్న దున్‌హువాంగ్ సోలార్ ప్లాంట్‌ను చూస్తే అది నిజం కాదనిపిస్తుంది. నిప్పులు కురిపించే ఎడారి ఎండను ఒడిసిపట్టి రాత్రి వేళ కూడా విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ఈ ప్లాంట్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. దాదాపు 12,000 భారీ అద్దాలతో నిర్మితమైన ఈ ప్రాజెక్టు పునరుత్పాదక ఇంధన రంగంలో ఒక సరికొత్త విప్లవమని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

### ఏమిటీ ప్లాంట్ ప్రత్యేకత?

ఈ ప్లాంట్ మనం చూసే సాధారణ ఫోటోవోల్టాయిక్ ప్యానెళ్లతో పనిచేసేది కాదు. దీన్ని 'మొల్టెన్ సాల్ట్ కాన్సంట్రేటెడ్ సోలార్ పవర్' (సీఎస్‌పీ) ప్లాంట్ అని పిలుస్తారు. దీని నిర్మాణం చూస్తే మధ్యలో ఒక భారీ టవర్, దాని చుట్టూ వేల సంఖ్యలో అద్దాలు అమర్చి ఉంటాయి. ఇక్కడ ఉన్న 12,000 అద్దాలు సూర్యుడు కదులుతున్న దిశకు అనుగుణంగా వాటికి అవే పొజిషన్‌ను సర్దుబాటు చేసుకుంటాయి. ఇవి సూర్యరశ్మిని పరావర్తనం చెందించి సరిగ్గా 260 మీటర్ల ఎత్తున్న సెంట్రల్ టవర్‌పైకి కేంద్రీకరిస్తాయి. ఆ టవర్ పైభాగంలో ఉండే రిసీవర్‌లో 'ద్రవ ఉప్పు'(మొల్టెన్ సాల్ట్) ఉంటుంది. అద్దాల నుంచి వచ్చే తీవ్రమైన వేడి వల్ల ఈ ఉప్పు సుమారు 565 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతకు చేరుకుంటుంది.

### రాత్రి పూట విద్యుత్తు ఎలా సాధ్యం?

ఈ ప్లాంట్‌లోని అసలైన మ్యాజిక్ ఇక్కడే ఉంది. పగటిపూట వేడెక్కిన ఈ ద్రవ ఉప్పును భారీ ఇన్సులేటెడ్ ట్యాంకుల్లో నిల్వ చేస్తారు. ఈ ఉప్పు తనలోని వేడిని చాలా కాలం పాటు కోల్పోదు. సూర్యుడు లేని సమయంలో లేదా రాత్రి వేళల్లో ఈ వేడి ఉప్పును ఉపయోగించి నీటిని ఆవిరిగా మారుస్తారు. ఆ ఆవిరి ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. తద్వారా 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది. ఈ టవర్ ద్వారా ఏటా సుమారు 390 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఏటా సుమారు 3.5 లక్షల టన్నుల కార్బన్ ఉద్గారాలను దీని ద్వారా తగ్గిస్తున్నారు.

### భవిష్యత్తుకు మార్గదర్శి

ప్రపంచం ప్రస్తుతం శిలాజ ఇంధనాల నుంచి స్వచ్ఛమైన ఇంధనం వైపు మళ్లుతోంది. బ్యాటరీ స్టోరేజ్ ఖరీదైన వ్యవహారంగా ఉన్న తరుణంలో 'మొల్టెన్ సాల్ట్' ద్వారా ఉష్ణాన్ని నిల్వ చేయడం అనేది అత్యంత చౌకైన, సమర్థవంతమైన మార్గం. దున్‌హువాంగ్ ప్రాజెక్టు కేవలం చైనాకే కాదు, ఎడారి ప్రాంతాలు ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలకు కూడా ఒక గొప్ప అవకాశం అని కొందరు సూచిస్తున్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .